కీర్తనలు

# విష్ణు సేవా ప్రభంధము



ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్
www.freegurukul.org


సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజి
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస
అమ్మ శారదా దేవి
గురు వివేకానంద
గురు సాయిబాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళ స్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

Free Gurukul

"ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్" ద్వారా విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందించే సేవా కార్యక్రమంలో బాగంగా ఈ పుస్తకాన్ని భారత ప్రభుత్వపు వెబ్ సైట్( డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా) నుంచి సేకరించి అందిస్తున్నాము. ఇందుకు మేము వారికి కృతజ్ఞత తెలియచేసుకుంటున్నాము.

సాయి రామ్ వారి సేవల విస్తరణలో బాగంగా ఈ ఫౌండేషన్ స్థాపించబడినది. ఈ స్వచ్ఛంద సంస్థ ద్వారానే అన్ని సేవలు అందించబడును. ఇటువంటి పుస్తకాలు మీరు వ్రాసినట్లయితే (లేక) సేకరిస్తే మాకు తెలియచేయండి. మేము ప్రతి విద్యార్థికి ఉచితంగా అందేలా చేస్తాము, తద్వారా ఉన్నత విలువలు, నైపుణ్యాలు కలిగిన విద్యార్థులను మన దేశానికి అందించవచ్చు. మాతో కలిసి నవ భారత నిర్మాణ కార్యక్రమంలో పనిచేయుటకు, భాగస్వామ్యం అగుటకు ఆసక్తి ఉంటే సంప్రదించగలరు.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in
2) ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ వెబ్ సైట్ : www.freegurukul.org
3) సాయి రామ్ వెబ్ సైట్ : https://sites.google.com/site/sairealattitudemanagement
4) మొబైల్ ఆప్: Free Gurukul

గమనిక: భక్తి,జ్ఞాన,ధర్మ ప్రచారార్ధం ఉచితంగా eBook రూపంలో భారత ప్రభుత్వపు డిజిటల్ లైబ్రరీ సహాయంతో ఇవ్వడం జరిగింది. ఇది లాభార్జన దృష్టిలేని ఉచిత సేవ. ఈ సేవలో అంతర్జాలంలోని(ఇంటర్నెట్) లైసెన్సు / కాపీరైటు అభ్యంతరాలు లేనివి అనుకొన్న పుస్తకాలను గ్రహించటం జరిగినది. అనుకోకుండా ఏవైనా అభ్యంతరకరమైనవి ఉన్నచో మాకు తెలుప మనవి, వాటిని తొలగించగలము అని మనవి చేసుకొంటున్నాము.

Website: www.freegurukul.org | Mobile App: Free Gurukul | email: support@freegurukul.org

Facebook: www.facebook.com/freegurukul | Help Line / WhatsApp: 904 202 0123

" మన లక్ష్యం: విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య అనేది ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందరికి అందించబడాలి "

ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ – Free Gurukul Education Foundation

సర్వం పరమాత్మ పాద సమర్పణమస్తు

భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

**http://www.new.dli.ernet.in**



# అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్న్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.

రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!



మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

# PALLAKI SEVA PRABANDHAM

## TELUGU OPERA OF

## SHAHAJI MAHARAJA OF TANJORE

(1684—1710 A. D.)

WITH THE SONGS IN NOTATION IN TAMIL AND TELUGU

(together with the text of Vishnu pallaki seva prabandham)

P. SAMBAMOORTHY, B.A., B.L.,
*(Head of the Department of Indian Music, University of Madras)*

—

## CONTENTS


| | Page |
|---|---|
| Frontispiece : Temple of Tiruvarur with the Kamalalayam, the famous tank in front ... | |
| Preface ... | v |
| Introduction (English) ... | vii |
| Do (Tamil) ... | xi |
| Do (Telugu) ... | xv |
| Pallaki Seva Prabandham: Text in Telugu | 1 |
| Do Text with the songs in notation (Tamil) ... | 15 |
| Do Songs in notation (Telugu) ... | 75 |
| Vishnu Pallaki Seva Prabandham : Text in Telugu ... | 105 |

శ్రీరస్తు.

శ్రీగణాధిపతయేనమః.

# పల్లకి సేవ ప్రబంధము.

## ప్రార్థనాదికము

ద్వి॥ శ్రీకరిముఖునిఁ బోషితచతుర్ముఖుని । నేకదంతుని దురితేభకేసరినిఁ ।
దారకదైత్యవిదారుని గుహుని । గారవంబునఁగన్న గౌరీశంకరుల ।
పల్లకిసేవప్రబంధంబుగాను । నుల్లాసమునఁజతు రుదధులవెలయ ।
సర్వసర్వంసహా చక్రంబునేలు । [1] శర్వపాదాంబుజ సన్నుతిపరుఁడు ।
[2] వాసరవల్లభాన్వయరాజమౌళి । భోసల శ్రీసాహ భూపురందరుఁడు ।
విరచించెఁ గవులెల్ల వేనోళ్ళఁబొగడ । ధరణిలో నాచంద్ర తారార్కముగను ॥ 1

సీ॥ పూవువింటివజీరు బూతి పేరిటిబుక్క । నొఅప్పక్రొన్నెలమొక్క నొడలుజడలు ।
బువ్వపేరిటివారి [3] కవ్వంబు నెలమిని । సురగాలి చెలికాని చూపుతూపు ।
తొలివేలుపుల యీలువులనెల్లఁగొనుచెల్వు । విలసిల్లుపెనుచిల్వ విన్నుమేను ।
పదిమొగంబులవానిఁ బడలించునెఱిలావు । నెఱి [4] తూపుదొరతావు విల్లువిల్లు ।

సారె వహియింప శోభిల్లు చక్కనయ్య ।
కరిముఖునికయ్య బూషిల గములజియ్య ।
సుధలవెఁదజల్లు కడగంటి చూడ్కిచేత ।
బుడుతనెలతాల్పు పమునెప్డుఁ బ్రోచుఁగాత ॥ 2

---

[1] పరమేశ్వరుఁడు [2] సూర్యవంశపు రాజశ్రేష్ఠుడు [3] పాఠాంతరము - కవ్వంపు
[4] పాఠాంతరము - తూర్పుదొర. ఈ పాదమున యతిభంగము కలదు,

## కథా ప్రారంభము

[పార్వతీదేవి పరమేశ్వరవియోగమును సహింపఁజాలక పరమేశ్వరు నెట్లైన తన యొద్దకుఁ బిలిచికొని రండని చెలికత్తెలనువేడుకొన్నది. వారా పనిమీద పరమేశ్వరునొద్దకుఁబోయిరి. దేవదేవుఁడగు పరమేశ్వరుఁడప్పుడు నిండుకొలువై యుండగఁజూచి వారా సభావైభవమును వర్ణించుచున్నారు.]

కః [1] చలిగట్టుపట్టి నాథుని । వలపునఁదెమ్మన్న నిందు వచ్చితిమిదుగో
కొలువున వెలయుమనుండెడి । [2] కలువలదొరతాల్పు చెలువుఁ గనుఁగొనవమ్మా ॥ 3

దరువు. 1. శంకరాభరణ రాగము – త్రిపుట తాళము.

పల్లవి. కొలువై యున్నాఁడే దేవదేవుఁడు ॥ (కొ)

అనుపల్లవి. కొలువై యున్నాఁడే – కోటిసూర్యప్రకాశుఁడె
[3] వలరాజుపగవాఁడే – వనిత మోహనాంగుఁడె॥ (కొ)

చరణములు 1. బలుపొంకమగు చిలు – వలకంకణములమర
నలువంకల మణిరు – చులవంకతనరఁ
దలవంక నలవేలు – పులవంక నెలవంక
వలచేతనొకజింక – వైఖరిమీరంగ॥ (కొ)

2. మేలుగ రతనంపు – రాలుచెక్కినయుంగ
రాలు భుజగకేయూ – రాలు మెరయఁగఁ
బాలుగారుమోమున – శ్రీలుపొడమ పులి
తోలుఁగట్టి [4] ముమ్మొన – వాలుఁబట్టిచెలఁగ॥ (కొ)

3. ఆసలఁగ్రొన్నన – వాసన నిండార
భాసమానమణిసిం – హాసనాంతర ని
వాసుఁడగుచు నిజ – దాసులపెన్నిధి
భోసలసాహ భూ – వాసవుదైవము॥ (కొ)

కః [5] బృందారకు లందఱు హరు । వందనముతొనర్ప నంది వడిబెత్తముచే
నంది సదానంది గమి । న్నంది నుతించెడిని జలజనయనరో వినవే॥

---

[1] హిమవంతుని కూతురగు పార్వతీదేవి. [2] చంద్రుని ధరించినవాఁడగు పరమేశ్వరుఁడు
[3] మన్మథుని నాశన మొనర్చినవాఁడు, పరమశివుఁడు. [4] త్రిశూలము, [5] దేవతలు,

దరువు. 2. సావేరి రాగము - రూపక తాళము

1. [1] పాకారిమ్రొక్కీని చేకొనవయ్యా - లోకనాయకా పరాకా హెచ్చరికా॥
2. [2] అంబుజభవుఁడు జోహారుఁజేసీని - [3] శంబరారి హర సామీ హెచ్చరికా॥
3. [4] నీలవర్ణుఁడు వచ్చి కేలుమోడ్చీని - [5] ఫాలలోచన భక్తపాలా హెచ్చరికా॥
4. దాసులు ముని దిక్పతులు దండమిడేరు - శ్రీసాహవినుత దేవేశా హెచ్చరికా॥

ఉ॥ పిక్కటిలంగ నిల్చి మును పెట్టిన - పాదములెత్తి మోపఁదా
వెక్కడలేక సందడినొ - కించుకఁద్రోయుచుఁ బోయి ముందరన్
బ్రక్కలఁజేరి దేవతలు - పాయక శంకరుతో స్వకార్యముల్
మ్రొక్కుచు విన్నవించెదరు - ముంగలఁజూడు [6] కురంగలోచనా॥ 5

దరువు. 3. మోహన రాగము - మిశ్రచాపు తాళము.

పల్లవి. ఎటులరమ్మందునో యమ్మా [7] యిందుధరుని - ఎటులరమ్మందునో యమ్మా॥

అనుపల్లవి. [8] నిటలనేత్రుఁడు నేఁడు నిండు కొలువై యున్నాఁడు॥ (ఎటుల)

చరణములు 1. [9] పదివేసములసామి పలుకులాలించి చాల
ముదమున నాతనితో ముచ్చటాడేటి వేళ॥ (ఎటుల)

2. తెలియఁగ లోకముల తెఱఁగెల్ల విన్నవించే
నలువను గనుఁగొని నవ్వుచుండేటి వేళ॥ (ఎటుల)

3. కలయఁగఁ జాల రాచ కార్యములు విన్నవించే
బలవైరి మదిలోని భయముఁదీర్చే వేళ॥ (ఎటుల)

4. దినదినము దేవాదిదేవునిపై శ్రీసాహ
ఘనుఁడు గావించుమేటి కవితలు వినువేళ॥ (ఎటుల)

చం॥ కటకట ప్రొద్దువోయె [10] నుడుకాంతశిఖామణి దేవకామినీ
నటనముఁజూచి [11] వెన్నుని మనంబలరన్ వచియించుచున్న వాఁ
డటు తడవాయెనంచు మనమం [12] దచలాత్మజ యల్గ నిట్టి సం
కటమున కేమిసేయుదము కంజనిభానన విన్నవింపవే॥ 6

బేగడ రాగము

ద్వి॥ కమలాయతాక్షి శంకరునితో సురలు - తమ తమ మనవి నంతయుఁదెల్ప లేవొ
యారీతి మనమచలాత్మజ వితము - కూరిమి రెట్టింపఁ గొసరుచు వద్ద
పోయితెలుపుదమన్నఁ బోసిరు వీర - లాయెఁబో యీపట్టి యడియాస మాని
సన్నగా హరుని భూషణములతోను - విన్నవింపు మఁటంచు వేఁడుద మిపుడు
తలమీఁదనున్న [13] మందాకినిఁజూచి - తెలియఁబలుకు మఁటంచుఁ దెలుపుదమఁటవే॥ 7

---

[1] ఇంద్రుఁడు. [2] బ్రహ్మ. [3] శంబరుఁడను రాక్షసునిఁ జంపినవాఁడు, పరమేశ్వరుఁడు. [4] విష్ణువు. [5], [8] నెన్నుదుట కన్నుగలవాడు, పరమశివుఁడు. [6] (అందమైన) లేడి కన్నులు గలదానా. [7] చంద్రునిధరించినవాఁడు. [9] దశావతారములెత్తినవాడు, విష్ణువు. [10] చంద్రుని ధరించినవాడు, పరమేశ్వరుఁడు. [11] విష్ణువు. [12] పార్వతి. [13] గంగ.

దరువు. 4. శంకరాభరణ రాగము - త్రిపుట తాళము.

పల్లవి. ఇదివినరాదే యీమాటలు - ఇదివినరాదే॥

అనుపల్లవి. ఇదివినరాదే యీమాటలు - ఇదివినరాదే (ఇది)

చరణములు 1. ఇదిమహాపెనుగంగ యెవరినైనఁబట్టు - వదలిసప్పుడే పుట్టి ముంచు అట్టె
బెదరించి మరలఁదేలించు మించి-హృదయేశు నడు నెత్తి నెక్కి నటించు (ఇది)

2. మగనినెత్తిమొట్టి మఱియొక్క మగవానిఁ-దగిలించుకొను [1] హాంతకారి, మూడు
జగముల మ్రోగిన భేరీ, రాళ్లఁ - దెగఁగోసిపాఱెడి దేశాలమారి (ఇది)

3. పుట్టినబిడ్డలఁ బొట్టనుంచి యెగఁ - గొట్టి లేవను [2] బలునీలి యెంత
[3] గట్టైన [4] జుణుఁగు కరాళి యిది - మిట్టపల్లములేని పుట్టుగయ్యాళి (ఇది)

వ॥ వినవే చెలియా ! నీవు చెప్పినది నిలువరమే. సరి, గంగకు తెలియకుండ మృగముతో
విన్నవింతుమే.

దరువు. 5. మధ్యమావతి రాగము - ఆది తాళము.

పల్లవి. విన్నవింపవేమా చిన్నిమృగమా॥

అనుపల్లవి. ఇన్నెలదారితో నివుడు మా మనవి (విన్న)

చరణములు 1. సవినయగుణి యని చనువరి యని కవి - శివుఁడు దయను నినుఁ జేకొన్నాఁడే
భువి నీ భాగ్యముఁ బొగడఁదరమ హరు-చెవిలో నమృతము చిల్కఁగ నుద్దివి (విన్న)

2. దొరలచెంతలను దిరిగేవారికిఁ - జిరపుణ్యంబులు చేరుగదే
గరిమమీఱ పరోపకారము గావున - మఱువక రాజశిఖామణికి మా మనవి (విన్న)

3. మాకీకార్యము మనలకచేయుము - నీకుమ్రొక్కెదము నెనరునను
ఆకల్పమునిత్యసేవవాటిల్లఁగ-జోకను సాహనుత [5] సోమాస్కంధమూర్తితో(విన్న)

చం॥ సకియరో చాలు కూర్మి దయ సత్యము పల్కు వివేకకీర్తు లె
వ్వికలు పరోపకారములు నీతియు బుద్ధియు రాయబారముల్
మెకములకేడ నమ్మ నిఁక మీఁదటి కార్యము సంఘటిల్లగ
సకలము [6] కుండలీంద్రునకు సారెకుఁ దెల్పెదమమ్మ నెమ్మిగ॥ 8

---

[1] శూరురాలు. [2] పెద్ద మాయలాడి. [3] పర్వతము. [4] మోసగించు. [5] పరమ
శివుఁడు. [6] సర్పము.

దరువు. 6. సావేరి రాగము - ఆది తాళము.

పల్లవి. తెలుపవయ్యా మామనవి [1] చిలువలరాయా॥

అనుపల్లవి. పలుమాఱు శంకరునితో భక్తవశంకరునితో (తెలు)

చరణములు. 1. చలపట్టి కాచినట్లాయె సమయమింతైన లేదాయె
తలప రెండు జాములాయె దాదుఫిర్యాదు లేదాయె (తెలు)

2. పోఁడిమి సముఖమునఁ బోసీరు [2] జేజే లెంతైన
ఆడువారని నీవైన నాదరించి సామితోన (తెలు)

3. తడవుసేయక లెమ్మని తరుణిపై దయచేయుమని
విడిదికి రమ్మని సాహ భూ విభు దైవముతోఁబూని (తెలు)

క॥ పలువిసము రెండు జిహ్వలు - గలవారల కేడనైనఁ గలవే నెనరుల్
[3] కలశాంబుధితనయునితోఁ - దెలివిడిగాఁ. గార్యమిఁకను తెలుపుదమమ్మా॥ 9

చం॥ మఱువక చందమామ వినుమా యిది నీకొకభారమా ? రమా
తరుణిసమాన మాగిరిజ తామసమా చలమేల మానుమా
కరములమ్రొక్కి మామనవిఁ గైకొనుమా హరుతోడఁదెల్పుమా
వెఱవక చూడుమా మదిని [4] వీధివిటంక శిఖాంకరత్నమా॥ 10

దరువు. 7. పంతువరాళి రాగము - ఆది తాళము

పల్లవి. పొలఁతియింతైనా దయ పుట్టునఁటవే॥

అనుపల్లవి. హాలహాలముతోఁబుట్టిన [5] అన్నెకానికి (పొలఁతి)

చరణములు1. చెల్లెలియిల్లు కొద్దిచేసి మెల్లనె [6] యొజ్జ - పల్లవపాణిఁబట్టిన పాపజాతికి (పొలఁతి)

2. కూరిమి తమ్ములమీఁది కొండెగానికి-రేల దూరి నెలఁతల నేఁచే దోసకారికి (పొలఁతి)

3. చాన నీనివేఁడుట చాలుచాలునే పోవే - [7] మేనుదెలియనివాని మేనమామకు (పొలఁతి)

[ఎవరితోఁజెప్పి పంపుటకును వీలుగామి చెలికత్తెలు తామే స్వయముగా పరమేశ్వరు నొద్దకేగి తమదేవియగు పార్వతిం గూర్చి యాయనతో మనవి చేయుచున్నారు.]

ద్వి॥ ఓదీనమందార [8] యోనగాగార - ఓదయాసాగర యోశుభాకార
వామాక్షిగౌరి దేవరరాకఁగోరి - కామునిచేఁదూలి గాలిచే సోలి
కరఁగుచున్నది చాల కలికియీవేళ - కలయరావయ్య శంకర చక్కనయ్య॥ 11

---

[1] సర్పము. [2] దేవతలు. [3] సముద్రమునందుఁ బుట్టినవాఁడు, చంద్రుఁడు.
[4] వీధీవిటంక త్యాగేశుఁడను పేరఁబ్రసిద్ధినొందిన పరమేశ్వరుని శిరోలంకారము. చంద్రుఁడు.
[5] అన్యాయపరుఁడు. [6] గురువు. [7] మన్మధుని. [8] (కైలాస) పర్వతవాసి.

దరువు. 8. సౌరాష్ట్రి రాగము - మిశ్రచాపు తాళము.

పల్లవి. ఏలుకోవయ్య చక్కనయ్య తాళలేవయ్య మా బాల
ఏలుకోవయ్యా యింతతడవేల రావయ్య॥

అనుపల్లవి. ఏలుకో శంకర [1] కాలగర్వహర - ఫాలలోచన హర లీలావిహార (ఏలుకో)

చరణములు 1. మొలకతెమ్మెరలకుఁ గులుకు తుమ్మెదలకు - తళుకువెన్నెలలకు నులుకుర చాల
మెలఁకువఁదేనియ లొలుకఁగ కలకల - పలుకు రాచిలుకల కళుకు మాబాల (ఏలుకో)

2. మారురాయిడి కెంత బారురా శయ్యను - జేరురా నీపేరు చీరురా చాల
మీఱు రాతిరి యని మూరురా చెలులను - గోరురా విరులను గేరురా బాల। (నేలుకో)

3. సోలురా వలపునఁ దూలురా విరహాబ్ధిఁ - దేలురా మము బతిమాలురా చాల
మేలురా యీవగ చాలురా సతి జవ - రాలుగా లేఁదీగెఁ బోలురా బాల (నేలుకో)

క॥ విను [2] వినుసికదేవర మన - విని విని తసకొలువు మాని విరిపల్లకి తె
మ్మన పున మలరఁగఁ దెచ్చిరి - దినదిన మొకవింత నెమ్మదినిఁ గనుఁగొనవే॥ 12

దరువు. 9. శంకరాభరణ రాగము - మిశ్రచాపు తాళము

పల్లవి. సింగారంపు పల్లకి చెలువుఁజూడవే॥

అనుపల్లవి. సంగీతమేళముతోను సన్నుతించీనిదేవుని॥ (సిం)

చరణములు 1. జిగిమించు జలపూఁత [3] జీనిపన్నాంగము - బిగువునిండు [4] బురుసా పింజెలును
నిగనిగయను పచ్చి పగడంపు దండియు - [5] మగరాల నిగరాల మంచి
చట్టములుగల (సిం)

2. చిఱుతపచ్చల గచ్చు చేసిన తబుకిటి - [6] కురువిందముల కీలు కొనుగుబ్బలు
జరిగకండ నల్లిన జమిలి [7] నలి దిండులును - ఒఱుగుబిళ్ళలు పట్టు కీలులు
బిళ్ళలుగల (సిం)

3. [8] సరిజీని కుట్టుల సగలాత్తిమెత్తలు - హరినీలములను [9] కత్తెరకాళ్లను
[10] హురుముంజిపూసల నొఱపైన కుచ్చులు - పరఁగఁ [11] గురాళము పట్టుతోర
ణములుగల (సిం)

గీ॥ వేడుకలుమీఱ [12] జన్నంపు వేఁటకాడు
నేఁడు చేడియతో ముచ్చ టాడరాఁగఁ
బ్రోడలైనట్టి [13] జేజేలు కూడి సామి
[14] కూడిగముచేయు జాడలు చూడు మబల॥ 13

---

[1] యముని గర్వమడచినవాడు, పరమశివుఁడు. [2] ఆకాశమే శిఖగఁ గలవాఁడు, పరమశివుఁడు. [3] పల్లకి మీది అందమైన కప్పు. [4] ఎఱ్ఱపట్టు కుచ్చెలు. [5] శ్రేష్ఠమైన మాణిక్యములు. [6] కెంపులు. [7] సన్నని. [8] బంగారు సరిగ పనిగల పఱపులు. [9] పల్లకికాళ్లకడుగున పోటీగానమర్చెడు మార్పుకాళ్లు. [10] ఒకదేశము. [11] చప్పరము. [12] దక్షప్రజాపతి యజ్ఞమును నాశన మొనర్చినవాడు, పరమశివుఁడు. [13] దేవతలు. [14] సేవ.

దరువు. 10. భైరవి రాగము - ఆది తాళము.

పల్లవి. కమలాయతాక్షిరో కనుఁగొనవే నేటి వింత - కనుఁగొనవే॥

అనుపల్లవి. అమరులీశుని కూడిగముసేయు వింతలు (కమలా)

చరణములు 1. [1] కలవాఁడు గమ్మని కపురంపువిడ మీయ - బలవైరి కాళాంజిఁ బట్టిరాఁగ
మలయజపవనుఁడు ఘంచిసురటివీవ - [2] నలువ వినుతిసేయ వెలయవచ్చు
దేవుని (కమలా)

2. గరిమ [3] జముఁడు కుంచెకత్తి * కేడెముఁ బూన-వరుణుఁడు చలువ పావడలు వేయ
గురికాఁడైన చంద్రుఁడు గొడుగునుఁ [4] బడగను - ధరియింప సొంపునఁ దనరు
దేవదేవుని (కమలా)

3. గరుడకిన్నరయక్ష గంధర్వపతు లెల్ల - మురువు మించిన గానములు చేయఁగ
సరస రంభాదులు జతగూడి నటియింప - హరితో నవ్వుచు వచ్చు
వరసాహేంద్రుదేవుని (కమలా)

దరువు. 11. నాదనామక్రియ రాగము - మిశ్రచాపు తాళము

పల్లవి. కదలింపకురోయి పల్లకిఁ గదలనీకురోయి చాల
కదలింపకురోయి పల్లకి॥

అనుపల్లవి. మృదువైన జంగమయ్య మేనునొచ్చీని ఆ ఆ (కద)

చరణములు 1. హరువుగ మెల్లమెల్లనె యడుగులిడరోయి మా
[5] పురవైరికి బడలికఁ బుట్టఁబోయ్యీని ఆ ఆ (కద)

2. మరలి భుజములదండె మార్చఁవలదోయి యింద్ర
హరివిరించ్యాదిసన్నుతుఁ డలయఁబోయ్యీని ఆ ఆ (కద)

3. తిన్నఁగ నడవనీయరోయి తీవరమేలరోయి కుక్షి
నున్నబ్రహ్మాండములెల్ల నూఁగఁబోయ్యీని ఆ ఆ (కద)

క॥ ఈలాగు వైభవంబుల - ఫాలాక్షుఁడు గౌరినగరి ప్రాంతంబులజే
జేలు నుతింపఁగఁజేరెడి - లీలను గనుఁగొనవె ముద్దులేమరొ వినవే॥ 14

చూర్ణిక.

జయజయ సకల [6] గీర్వాణ వందిత పాదారవింద।
జయజయ [7] కనకధరాధరకోదండ।
జయజయ దనుజాంతక [8] కాండ।
జయజయ [9] గండస్థల నిగన్నిగన్మణికుండలికుండల। సద్గుణమండల।
జయజయ సాహధరాధిప చిత్తాంబుజ [10] పతంగ।

---

[1] కుబేరుఁడు. [2] బ్రహ్మ. [3] యముడు, * డాలు. [4] టెక్కెము లేక జెండా. [5] రాక్షసుల మూడుపురములు నాశనము చేసినవాడు, పరమశివుఁడు. [6] దేవతలు. [7] మేరు పర్వతమును ధనుస్సుగఁ దాల్చినవాడు. [8] బాణము. [9] చెక్కిళ్లు. [10] సూర్యుడు.

జయజయ ధవళాంగ।
జయజయ నిజభక్తభయనాశ।
జయజయ త్యాగేశ। నమస్తే నమస్తే నమః॥ 15

దరువు 12. పంతువరాళి రాగము - ఆది తాళము.

1. పాదావధానము పాదగమనము బహు
పరాకెచ్చరిక దేవాదిదేవ॥ (పాదావ)
2. పాదాంబుజముల మునులు పూజించేరు
బహు పరాకెచ్చరిక దేవాదిదేవ॥ (పాదావ)
3. ఇదిగోయింద్రుఁ [1] డనలుఁ డిదిగో [2] శమనుఁడు
హెచ్చరిక * పరాకు దేవాదిదేవ॥ (పాదావ)
4. ఇదిగో [3] పుణ్యజనుఁ డిదిగో [4] జలేశుఁడు
హెచ్చరిక పరాకు దేవాదిదేవ॥ (పాదావ)
5. ఇదిగో [5] గంధవాహుఁ డిదిగో ధనేశుఁడు
హెచ్చరిక పరాకు దేవాదిదేవ॥ (పాదావ)
6. ఇదిగో యీశానుఁ డిదిగో గీర్వాణులు
హెచ్చరిక పరాకు దేవాదిదేవ॥ (పాదావ)

క॥ ముదమున [6] మదనాంతకు సం। పదలను గనుగొంటి మిపుడు పతికెదురుగ నే
గెదనని పొదలుచునున్నది। సుదతీమణిపడకయిల్లు చూడవె చెలియా॥ 16

దరువు. 13. పంతువరాళి రాగము - ఝంప తాళము.

పల్లవి. ఎంతవేడుకలాయె నీ పడకయిల్లు చూడ - నెంతవేడుకలాయె॥
అనుపల్లవి. [6] కంతుదమనునకు యోగ్యమువహింపఁగను (ఎంత)
చరణములు 1. పసిఁడి నిగ్గుల మిసమిసలాడు కుడ్యములఁ - బొసఁగ వ్రాసిన జలపూఁత చిత్తరులఁ
బసకెంపు పగడంపుఁ బలుతోరబంధముల - నసమాన వజ్రముల నమరు
తలుపులను (ఎంత)
2. చెలఁగు రత్నములగ్రుచ్చిన తోరణంబులను-నలరు పచ్చల మించు నసఁటికంబముల
వెలహెచ్చు [7] వెలిపట్టముల మేలుకట్టులను - లలితముగ ముత్తెముల [8] రంగ
వల్లులను (ఎంత)
3. కురువిందమణులచప్పరకోళ్ళమంచములఁ - బరగుమెత్తలను [9] హొంబట్టుతలగడల
వరుస కస్తూరి జవ్వాజి చందనములదొరయు పువ్వుల దివ్య ధూపవాసనల (ఎంత)

క॥ మించి హరురాక కూరిమి। చంచలలోచనలు తెలుప సారెకు శృంగా
రించుక విలసిలుచున్నది। [10] చంచలలత రీతి శైలజనుఁగనుఁగొనవే॥ 17

---

[1] అగ్ని దేవుడు. [2] యముడు. * పాఠాంతరము - పరాకె [3] నైరృతి. [4] వరుణుడు.
[5] వాయుదేవుడు. [6] పరమశివుఁడు. [7] తెల్లనిగుడ్డలు. [8] ముగ్గులు. [9] బంగారు నరిగ
పట్టు. [10] మెఱపుతీగ.

దరువు. 14. కురంజి రాగము - ఆది తాళము.

పల్లవి. ఇదిగో కొలువై యున్నది హిమగిరికుమారి

అనుపల్లవి. మదనహరుని రాక మది నీవేళఁగోరి (ఇదిగో)

చరణములు.1. జలకములాడి హెచ్చైన జరిగచీరఁగట్టి-కులుకు ముత్యాలసరులఁ గురులమీఁదఁజుట్టి
నెలవంకఁబోల్నుదుట నిగ్గుగలయట్టి-తిలకము దిద్ది పలుకు చిలుకఁజేతఁబట్టి (ఇదిగో)

2. బంగరు పాపటబొట్టు పచ్చలబుగడలు-రంగైన రావిరేకలు రత్నాల [1] బవిరలు
శృంగారంపు వజ్రములఁ జేసిన కమ్మలు-సంగతిగ ధరియించి
శంకరునియిల్లాలు (ఇదిగో)

3. మురువు ముత్తెంపుముంగర మోహనమాలికలు-మెఱుగుచిందు సరములు
మిన్నలతీగలు
[2] సరపెణలు పతకములు సరసహారములు చిఱుతకెంపుల కుతికంటు
చెలగ జవరాలు (ఇదిగో)

4. కంకణసరములు, [3] గొడసరాలు,-కంకణములు సంకులగాజు లుంగరాలు
పొంకైన సందిదండలు పొసగ కేయూరాలు కొంకక తనర మేన
గుణవంతురాలు (ఇదిగో)

5. చిఱుగంటలు నొడ్యాణము జిగిలిమొలనూలు కురువిందములగజ్జెలు కొమరైన యందెలు
పొరలని పిల్లాండ్లు కులుకు బొచ్చిరికాయలు-పరగ సాహేంద్రుదేవుని
భాగ్యవంతురాలు (ఇదిగో)

గీ॥ నిగమగోచరు డిప్పుడు - నగజ నగరి, వాకిటను విల్వ జేజేలు - వందనములు
సలుపఁగని సోమనంది యెచ్చరిగఁదెలుపు చున్నముచ్చటఁజూడుమో చిన్నిచెలియ॥18

దరువు. 15. ఘంటా రాగము - ఝంప తాళము.

[4] అమరపతి మ్రొక్కె ఎచ్చరిక * పరాకు - అనలుడు మ్రొక్కె ఎచ్చరిక పరాకు
జముడు మ్రొక్కె ఎచ్చరిక పరాకు - చనువున నైరృతిమ్రొక్కె ఎచ్చరిక పరాకు
జలవిభుడు మ్రొక్కె ఎచ్చరిక పరాకు - ధనదుడుమ్రొక్కె ఎచ్చరిక పరాకు
ఈశానుడు మ్రొక్కె ఎచ్చరిక పరాకు-ఇతరదేవతలు మ్రొక్కెదరమ్మ ఎచ్చరిక పరాకు
దాసులు మునులు మ్రొక్కెదరు పరాకు - శ్రీసాహవినుత దేవరాణీ పరాకు

వ. ఈవిధమున దేవతల వందనములుగైకొని, దేవరాణి దేవదేవునికెదురుగ
నేగు వగఁ జూడవే!

క॥ నటనశిఖామణి కంజలి - పుటములు ఘటియించి వచ్చు పూఁబోణులతో
కుటిలాలక [5] శైలాత్మజ - యిటుల నుతించీని చూడు మిందునిభాస్యా॥ 19

---

[1] చెవులకు వేసికొను గుండ్రని నగలు. [2] బంగారు గొలుసులు. [3] చెంప సరములు.
[4] దేవేంద్రుడు. * పాఠాంతరము - పరాకె. [5] పార్వతీ దేవి.

దరువు. 16. సౌరాష్ట్ర రాగము - అది తాళము

పల్లవి. నీవే దైవశిఖామణి - దేవ చిదానందా॥

అనుపల్లవి. నీవే నాపెన్నిధి కరుణానిధి - [1] సోమాస్కందా॥

చరణములు 1. కదలని త్రిపురమహాటవి - కాలాగ్నియు నీవే
మదనుని రూప పయోనిధిఁ గలచిన - మందరగిరి నీవే
బెదరని [2] గజదనుజాధము నెత్తికిఁ - బెద్దపిడుగు నీవే
గదుముచు దిరిగే యంధకునికి లయ - కాల యముడు నీవే (నీవే)

2. ఘోర [3] శమన [4] వక్షోగిరినుగ్గుగఁ గొట్టిన [5] పవి నీవే
[6] నారసింహ [7] బీరమ్మణఁచిన యున్నతశరభము నీవే
[8] బోరన గరళము కబళించిన పెను భూతనాథుఁడీవే
కూరిమితోఁ గొలిచినవారల మునుగొంగుపసిండియు నీవే॥ (నీవే)

3. [9] చిఱుత తపసి పాలను విలసిలు సంజీవకరణి నీవే
హరి వాసవ బ్రహ్మాది దేవతల కాధారము నీవే
గరిమతోడ నిజభక్తుల పాలిటి కల్పతరువు నీవే
గుఱుతుగ భోసలసాహ నరేంద్రుని కులదైవము నీవే. (నీవే)

వ. చెలీ, వినవే, అంత పరమేశ్వరుండు.

ఉ. శ్రీగిరివల్లభుఁ డిట్లు వినుతి చేసి ధరాధరరాజపుత్రికై
లాగు లొసంగి తోడ్కొని మిళన్మణిపాళిక హంసతూలికా
భాగమునందు నుంచి తన భావము రంజిల ముచ్చటాడఁగా
నాగజరాజగామినులు హారతు లెత్తెదరమ్మ చూడవే। 20

[1] పార్వతితోను, కుమారస్వామితోను, కూడుకొని యున్నవాఁడు. [2] ఒక రాక్షసుడు. [3] యముని. [4] రొమ్ము అను పర్వతమును. [5] వజ్రాయుధము. మార్కండేయుని కాపాడుటకై పరమేశ్వరుఁడు యముని చంపుట ఇందు సూచితము. [6] విష్ణువు నరసింహరూపముధరించి హిరణ్యకశ్యపునిఁ జంపి యాతని రక్తముద్రాగి ఎల్లయెడల మహోద్రేకముతో విజృంభించుచుండగ దేవతలాతని బారినుండి లోకమును కాపాడుమని పరమేశ్వరుని ప్రార్థించిరఁట. అప్పుడు పరమేశ్వరుఁడు శరభరూపమును ధరించి నరసింహమును వధించెనని శైవగాథ. [7] పరాక్రమము. [8] శీఘ్రముగ. [9] మహాభక్తుఁడగు తిరునావుక్కరశు (అప్పర్) స్వామి యొక్క ప్రసిద్ధిని, ప్రజాదరణమును సహింపలేని జైనులు కొందఱు ఆయనకు పాలలో విషమును కలిపి యిచ్చి ఆయనను చంపివేయ ప్రయత్నించిరి, అప్పుడు పరమేశ్వరుఁ డావిషమును హరించి తన భక్తుని కాపాడెను.

17. మంగళము - ఘంటా రాగము - ఝంపతాళము.

పల్లవి. జయ మంగళం - నిత్య శుభమంగళం.

చరణములు 1. [1] మొలకచందురుపూవు గల వేల్పురాయనికి
తొలుకుఁజూపుల గట్టుదొర పట్టికి
[2] చిలుకబాబారౌతు బిలుకుమార్చిన వాని
కలర [3] తొలిజేజేల నణఁచు చెలికి॥ (జయ)

2. పరమ ముని వినుతా నుభావునికి దేవునికి
[4] మదనార్తి హరణచణ మతికి సతికి
[5] కరుణా రసాపగా కామునికి [6] సోమునికి
సరసగతి కోమలకు శ్యామలకును॥ (జయ)

3. [7] కదలి రా దొనఁ బూను [8] కాలసంహారునికి
వెడద [9] వేనలిఁ దాల్చు విపుల కుచకు
నుడివోని [10] చదువు లీనెడుహారముల వాని
కడర [11] సాహ నృపుఁ బ్రోచు నంబికకును. (జయ)

వ॥ వినవే, చెలియా! పరమేశ్వరుని కారగింపుసేవఁజేసే వగ చూడవే!

దరువు. 18. నాదనామక్రియ రాగము - ఆదితాళము.

పల్లవి. ఆరగింపవయ్య మ్రొక్కేమయ్య - మాయయ్య
అనుపల్లవి. కూరిమి గౌరితో కొండవీటి జంగమయ్య॥ (ఆర)

చరణములు. 1. [12] తిరువిసములు పొంగళ్లు [13] తిమ్మనములును
వరుగులు నేతి బూరెలు మెరుగు దోసె లిడ్డెనలును॥ (ఆర)

2. ఊరగాయలు కూరలు నొలుచు పప్పులును
సారఫలములు కండ చక్కెర [14] లుక్కెరలు॥ (ఆర)

---

[1] చంద్రరేఖను పుష్పము వలె శిరసున ధరించినవాఁడు. [2] చిలుక వాహనముగఁ గల మన్మథుని నాశనమొనర్చినవాఁడు. [3] పూర్వదేవతలు (రాక్షసులు). [4] పరమేశ్వరుని వివాహమాడి మఱల మన్మథు నుజ్జీవింపఁ జేసినది, పార్వతి. [5] కరుణా రసమను తరంగిణి (నది, గంగ) యందాసక్తిగలవానికి. పాఠాంతరము - కరుణా రసాపాంగ కామునికి. [6] ఉమ (పార్వతీదేవి) తో కూడి యున్నవాడు. [7] త్రిపురాసుర సంహార సమయమున మహాసముద్రమును అంబుల (బాణముల) పొదిగ ధరించినవాఁడు. [8] మృత్యుంజయుఁడు. [9] జడ ; కొప్పు ; కీలుగంటు. [10] సర్పహారముల ధరించువాఁడు. ఛందోవ్యాకరణ శాస్త్రముల మూల సిద్ధాంతములుకొన్ని సర్పముల వలన లోకమున ప్రవర్తింపఁ జేయఁబడె ననుట ఇందు సూచింపఁబడినది. [11] పాఠాంతరము, సహానృపు. [12] శ్రేష్ఠములగు పానీయములు. [13] మజ్జిగ పులుసులు. [14] చక్కెర చేర్చి పొరటిన రకరకముల పిండ్లు.

3. [1] కలవంటకములు పాయసము కలమాన్నములు
పరమాన్నము [2] లానవాలు పంచదారలు తేనెలు॥ (ఆర)

4. పొలుపైన దధ్యోదనము పులిహోరలును
మెలకు మీగడ పెరుగు మేలైన సొంతిమజ్జిగ॥ (ఆర)

5. కమనీయ పరిమళయుత గంగాజలము
గమగమని వాసించు కపురంపు విడెములు॥ (ఆర)

వ॥ చెలీ! పరమేశ్వరుని పవ్వళింపు సేవ చూడవే!

## 19. లాలి - మధ్యమావతి రాగము - ఝంపతాళము.

పల్లవి. లాలి లాలయ్య లాలి

అనుపల్లవి. లాలి [3] వృషభతురంగ లాలి [4] భవభంగ
లాలి కరుణాపాంగ లాలి ధవళాంగ॥ (లాలి)

చరణములు. 1. చనువు పెనగొన సాహశౌరి కడు బాళిఁ
దనరఁ జేసిన మేటి త్యాగేశ లాలి
ననబోణు లందఱు నందాబ్ధిఁ దేలి
వినిపించెదరు నీకు విను చంద్రమౌళి॥ (లాలి)

2. చెలియలకుఁ జూడఁ గన్నుల పండువాయె
చలిగట్టు పట్టికిని సంతస మాయె
కలకంతు లిరుగడల గానములు చేయ
నెలమితో సుఖియింపు మిఁక దేవరాయ॥ (లాలి)

3. పరగు బంగరు నిగ్గు పాలిండ్ల తోడ
సరసమగు రత్నాల సరము లల్లాడ
గరిమె ముత్తెములు ముంగురులు తూలాడ
సురకాంత లూచేరు సుఖియింపు మీఱు॥ (లాలి)

4. [5] జలజషండము లెల్ల కల వాసిఁ బాసె
నల సంజ మల్లియల [6] నళికులము మ్రోసె
కలయఁ [7] బులుగుల గుములు కలరవము చేసె
ఎలనాగఁ గూడి రమియింపు పరమేశ॥ (లాలి)

5. పద్దుగల మరుఁడు సుమబాణముల నూఱు
నొద్దికతొ [8] రేరాయఁ డుదయాద్రిఁ జేర
ముద్దుగుమ్మల కెల్ల మోహంబు మీఱ
ప్రొద్దాయె సుఖియింపు భోగీంద్రహార॥ (లాలి)

వ॥ చెలీ! పరమేశ్వరి చెలికత్తెలు దేవికి చేయు విన్నపములు వినవే!

---

[1] నూపు పొడి మొదలైన వానితో కలిపిన వంటకములు. [2] ఇవురఁగాచిన పాలు. [3] నందివాహనుఁడు. [4] పునర్జన్మము లేకుండ ననుగ్రహించువాడు. [5] తామరల సమూహములు. [6] తుమ్మెదలు. [7] పక్షులు. [8] చంద్రుఁడు.

దరువు 20. పున్నాగవరాళి రాగము - ఆదితాళము,

అష్టకము

1. భక్తితో దేవాదిదేవుని పాదపద్మము లొత్తుమీ
2. మెత్త మెత్తగ శంకరుని నెమ్మేన గంధము మెత్తుమీ
3. [1] సత్తుగా బంగారు సొమ్ములు చంద్రధరునకుఁ బెట్టుమీ
4. అత్తిపూల సరములను హరుని శిరమునఁ జుట్టుమీ
5. చెలిమితోఁ బరమేశు చెంతను జేరి సేవలు చేయుమీ
6. [2] సొలపునను హరు * శ్రాంతి తీరఁగ సురటి చేకొని విసరుమీ
7. వెలయ సాహవిభుండు చేసిన వినుతిపదములు పాడుమీ
8. అలయకను దేవాదిదేవుని కానందముగ రతిఁ గూడుమీ.

వ॥ సఖీ, చెలికత్తెలు దేవతలకుఁ దెలుపు హెచ్చరికలు వినవే.

దరువు 21. సైంధవి రాగము - మిశ్రచాపుతాళము.

1. [3] కనకాద్రిచాపుఁడు గౌరీ సమేతుఁడు ఎనసి శయ్యను సుఖియించుచున్నాఁడు
[4] వెనకయ్య నామాట వినవయ్య హెచ్చరిక పనివడి మునుజాము బారి తిరుగవయ్య
**హోహో** యనరయ్య ఓసురలార ! మీరు హోహో యనరయ్య ఓగణములార,
హెచ్చరికతోను॥
2. [5] ఖండేందుధరుఁడు ఏకాంతమై యున్నాడు రెండవ జాముపారు రేయియెల్ల
దండాల భైరవయ్య తనర వాకిలిఁగాచి యుండుము, హెచ్చరిక॥ (హోహో)
3. మీఱిన వేడుక మినుసిగదేవర కూరిమి సతితోడఁ గూడి యున్నాడు
సారెకు బహు హెచ్చరిక మూడో జాము బారి తిరుగవమ్మ భద్రకాళమ్మ॥ (హోహో)
4. పురహరుఁ డిప్పుడు పొలఁతిఁ గూడుకొని విరుల చప్పరమున వెలయుచున్నాడు
సరసత నాలవజాము బారి నీవు అరసి తిరుగవయ్య [6] అయ్యనారయ్య॥ (హోహో)

22. పంతువరాళి రాగము - త్రిపుటతాళము

(నాట్యాంత మంగళగీతము)

పల్లవి. మా పాలి దేవునికి మంగళం మముఁ గన్న తల్లికి మంగళం

చరణములు. 1. గంగాధరునికిఁ గరుణాబ్ధికి దివ్యమంగళదేహునికి మంగళం
సంగీతరసికకు జలజాక్షికి సర్వమంగళకు దేవికి మంగళం॥ (మాపాలి)

2. ముదిత శంకరునికి మోహనాకారునికి మదన సంహారునికి మంగళం
సదయాపాంగకు స్మరజీవనదాయినికి మదవతికి గిరిజకు మంగళం॥ (మాపాలి)

---

[1] శ్రేష్ఠమగు విధమున, [2] పారవశ్యము, * ఊఱట కలుగునట్లు. [3] త్రిపురాసుర సంహార సమయమున మేరుపర్వతమును విల్లుగ ధరించినవాఁడు, [4] వినాయకుఁడు. [5] చంద్రరేఖను ధరించినవాఁడు, [6] గ్రామదేవత.

3. రహిగల త్యాగేశునకు రాజమౌళికి సాహమహిపాల దేవునికి మంగళం
[1] గుహ కరిముఖులను కూరిమితోఁ గన్న మహితగుణాఢ్యకు మంగళం॥ (మాపాలి)

(నాట్య భాగము సమాప్తము)

ద్విపద. * శ్రీశంకరుని పేర శ్రీగౌరి పేర వాసవార్చితు పేర పార్వతి పేర
కేశవనుతు పేర గిరిసుతపేర - నీశుని పేర సర్వేశ్వరి పేర
భోగిభూషణు పేర పూఁబోణి పేర త్యాగేశు పేర [2] కాత్యాయని పేర
పల్లకిసేవ ప్రబంధంబు దివసవల్లభాన్వయుఁ దేకవసుధీశ ధర్మ
పత్ని దీపాంబ గర్భస్నిగ్ధపేటి రత్నంబు శ్రీసాహ చోళరాజేంద్రు
డొనరించె కవు లెల్ల నుల్లసిలంగఁ దనరుత నాచంద్రతారార్కముగను॥ 21

పల్లికిసేవ ప్రబంధము సర్వము సమాప్తము.

---

సూచన * నాట్యాంతమున నీద్విపదము చదువవలయును.

నటులు రంగస్థలమున, నాట్యప్రారంభమున ప్రార్థనాదికమందలి రెండవ పద్యమును (సీసపద్యము) తెరలోపలినుండి చదివి, కథాప్రారంభమునగల విషయ సూచనను ప్రేక్షకులకు తెలుపవలెను.

[1] కుమారస్వామి, వినాయకుఁడు. [2] కత్యయనుఁడు అను ఋషి గోత్రమునఁ బుట్టినది, పార్వతి.

# 1. "కొలువైయున్నాడే"

దరు :
29.

శంకరాభరణ రాగము - చాపు తాళము

| | | | |
|---|---|---|---|
| | **పల్లవి** | | |
| , స స రి రి గా మా | గా , మ గ రి రి గ రీ సా | ; , , గ మ ప | పపమమగా-మగరిమగరి-గరి |
| . కొలు వై, . యు | న్నా. . . . దే . . . | . . , దే . వ | దే . . . వు డు . . . . . . . |
| స. ని ,, | ,, ,, | సా, ; ; ॥ | |
| . . ,, | ,, ,, | . . . . . ॥ | |
| | **అనుపల్లవి** | | |
| , స స రి రి గా మా | గా , మ గ రి రి గ రీ సా | స ని స రీ స స రి రి స సా | రి సా రి రి గా |
| , కొలు వై. . యు | న్నా . . . . దే . . . | కో . టి . . సూ . . . ర్య | ప్ర కా శ . దే |
| , మ మ మా ప మ గా | మ పా ; ; | , మ మ మా ద ప మ గ | మ పా ; స ని దా |
| . వ ల రా జు . . | ప గ . . | . వ ల రా జు . . . | వ గ . . . . |
| ప-మ ప మా ద ప మ గ | మ పా మా పా | , స ని ద ప మా | మదపామగ-మగరిగమగరిమ |
| , వ ల రా జు . . . | ప గ వా దే | . వ ని త . మో | హ . నా ం . గు . . . దే . . . |
| గ రి (కొలు) | | | |
| . . | | | |
| | **చరణములు** | | |
| 3. పా , ప ప మ మ గా | గా , మ గ రి-రి గ రీ సా | స ని స రీ స స రి రి స సా | సా , స రి గా |
| ఆ , స . . . ల | గ్రా, . . . న్న. . న | వా . . . . స . . . న | వి ం డా . ర |
| , మా మా ద ప మ గ | మ పా మా పా | , స ని ద ప ప మ | దదపమగా మగరిగ మగరిమ |
| . ఖా స మా . . . | న మ ణి సిం | , హా . స . నా ం | త . ర . . . . . . వి . . . |
| గ రి - పా ప ప మ మ గా | గా . మ గ రి రి గ రీ సా | స ని స రీ స-స రి రి స సా | సా , స రి గా |
| . , వా సు . . . ద | గు . చు . . వి . . జ | దా . . . . సు . . . ల | పె . న్ని . ధి |

| | | | |
|---|---|---|---|
| , మా - మా ద ప మ గ | మ పా మా పా | , స ని ద ప ప మ | సదప మగా మగరిగ మగరిమ |
| . భో స ల . . . | సా . హ భూ | . వా . స . వు . | దై . . . . వ . . . ము . . . |
| గ రి (కొాలు) | | | |

(ఇది ముద్ర చరణము, క్రింద నివ్వబడిన రెండు చరణములును, ఇదే మాదిరి పాడవలయును.)

| | | | |
|---|---|---|---|
| 1. బ లు షొ ం క | మ గు చి లు | వ అ క ం క | ణ ము ల మ ర |
| న లు వ ం క ల | మ . ణి రు | చు ల వ ం క | త న ర ( |
| ద ల వ ం క | న ల వే లు | పు ల వ ం క | నె ల వ ం క |
| వ ల చే త | నా క జి ం క | పై ఖ రి | మీ ర ం గ (కొాలు) |
| 2. మే లు గ | ర త న ం వు | రా లు చె | క్కి న యు ం గ |
| రా లు భు | జ గ కే యూ | రా లు | మె ర య గ ( |
| బా లు గా | రు మో ము న | శ్రీ లు షొ | ఢ మ పు లి |
| తో లు గ ట్టి | ము మ్మొ న | వా లు ( బ | ట్టి చె ల ( గ (కొాలు) |

# 2. "పాకారి"

దరు : 15.

సావేరి రాగము - రూపక తాళము

సరిమపదస
సనిదపమగరిస

| | | | |
|---|---|---|---|
| 1. స రి సా స ని ధా | స రి మా మ గ రీ | మ గ మా గ రి స రి | మ వ దా ; |
| పా . కా . . రి | మ్రొ . క్కి ని . . | చే . . . . కొాన | వ . య్యా . |
| పా ప మ ప ద స స | ప ద పా , మ గ రి | స రి పా ప మ గ రి | మ గ మా గ రి సా॥ |
| లో . . క . నా . | య . కా . . ప . | రా . కా . . హె . | చ్చ . రి కా . . ॥ |

| | | | |
|---|---|---|---|
| | | | |

(మిగత అడుగులను ఇదే విధముగా పాడుము.)

| | | | |
|---|---|---|---|
| 2. అ ం భు జ | భ వు డు జో | హ రు జే | సీ ని |
| శ ం భ రా | రి . హ ర | సా మీ హే | చ్చ రి కా ॥ |
| 3. నీ ల వ | ఋ్ణ డు వ చ్చి | కే లు మో | డ్చి ని |
| ఫా ల లో | చ న భ క్త | పా లా హే | చ్చ రి కా ॥ |
| 4. దా సు లు | ము ని ది క్ప | తు లు ద ం డ మి | డే రు |
| శ్రీ సా హ | వి ను త దే | వే శా హే | చ్చ రి కా ॥ |

# 3. "ఎటులరమ్మందునో"

దరు : 28.

## మోహన రాగము - చాపు తాళము

సరిగపదస
సదపగరిస

| | | | |
|---|---|---|---|
| | | | |

### పల్లవి

| | | | |
|---|---|---|---|
| , గ ప ప గ గ రి | స స ధ సా స రి | గా , ; గ రి | గ పా - ప గ ప ద |
| . ఎ టు ల , ర . | మ్మ ం దు నో య . | మ్మా . . యి ం | దు ధ రు . ని . |
| స - స స స ద ద ప | ప గ రి గ గ ద ప | గ రీ సా ; | , ; ; ; ॥ |
| , ఎ టు ల , ర ం | మ ం దు నో . య ం | మా . . . | . . . . ॥ |

### అనుపల్లవి

| | | | |
|---|---|---|---|
| , ద రి సా సా | స ద స ద ప దా | ద సా స ద ద ప | గ ద ప - గ ప గ రి |
| . ని ట ల నే | త్రు . డు నే . డు | ని ం డు . కా లు | వై యు . న్నా , డు . |
| రి ॥ (ఎటుల) | | | |
| . ॥ | | | |

| | | | |
|---|---|---|---|
| | | | |

### చరణములు

| | | | |
|---|---|---|---|
| 4. . స రి గ గ గా<br>. ది న ది న ము<br>. ద రి సా సా<br>. ఘ ను డు గా<br>రి ॥<br>. ॥ (ఏటుల) | గ గా గ గ గ రి<br>దే . వా . ది .<br>ద ద స ద ప దా<br>వి ం చు మే . టి | , రి గ పా పా<br>. దే . పు ని<br>ద సా స ద ద ప<br>క వి త . లు . | ప పా ద ప దా<br>పై శ్రీ సా . హ<br>గ ద ప - గ ప గ రి<br>వి ను . వే . ళ . |

(ఇది ముద్ర చరణము. మిగత మూడు చరణములను ఇదే రీతిగా పాడుము.)

| | | | |
|---|---|---|---|
| 1. ప ది వే స<br>ము ద ము న | ము ల సా మి<br>నా త ని తో | ప లు కు లా<br>ము చ్చ టా | లి ం చి చా ల<br>దే టి వే ళ ॥ |
| 2. తె లి య గ<br>న లు వ ను | లో క ము ల<br>గ ను గొ ని | తె ర గె ల్ల<br>న వ్వు చు ం | వి న్న వి ం చే<br>దే టి వే ళ ॥ |
| 3. క ల య గ<br>ఐ ల వై రి | జా ల రా చ<br>మ ది లో ని | కా ర్య ము లు<br>భ య ము తీ | వి న్న వి ం చే<br>చే౽ వే ళ ॥ |

ద్విపద.
29.

## బేగడ రాగము - ఖండచాపు తాళము

సగరిగమపదపస
సనీదపమాగరిస

| | | | |
|---|---|---|---|
| | | | |
| గ మ పా మ<br>1. క మ లా య<br>గ మ ద పా<br>త మ త మ | పా ద పా<br>తా క్షి శం<br>గా మ ప గ రి స<br>మ న . వి . నం | ప ద పీ ద<br>క రు ని తో<br>మ గ మ ప మ<br>త యు దె . ల్ప | ప మ గ మ రి<br>సు ర లు . .<br>ద ద పా .<br>లే . దా . |

మిగత అడుగులను ఇదే విధములో పాడుము.

| | | | |
|---|---|---|---|
| 2. ఆరీతి | మనమచ | లాత్మజ | వితము |
| కూరిమి | రెట్టింప | గొనరుచు | వద్ద |
| 3. పోయితెలు | పుదమన్న | బోసీరు | వీర |
| లాయెబో | యీవట్టి | యడియాస | మాని |
| 4. సన్నగా | హరువి భూ | షణముల | తోను |
| విన్నవిం | పుమటంచు | వేడుద | మిపుడు |
| 5. తలమీద | నున్న మం | దాకిని | జూచి |
| తెలియబలు | కుమటంచు | దెలుపుద | మటవే ॥ |

# 4. "ఇది వినరాదే"

దరు :
29.

శంకరాభరణ రాగము - త్రిపుట తాళము

సరిగమపదనిస
సనిదపమగరిస

## పల్లవి

| | | | |
|---|---|---|---|
| , స స రిరిగా గ మ | ప ద ప ప మ గా గ రి సా | స రీ సా ; | స సా రి రి గా |
| . ఇ ది వి , . న . | రా , . దే . . . . . | ఈ . మా . | ట . లు . . |
| రి-సనిసా రిరిగా గమ | ప ద ప ప మ గా గ రి సా | స రీ సా ; | ధ నీ సా ; ॥ |
| . ఇ . ది వి . . న , | రా . . దే . . . . . | ఈ . మా . | ట . లు . ॥ |

## అనుపల్లవి

| | | | |
|---|---|---|---|
| , స స సా సా | స ని దా నీ సా ; | ప స ని ద ప ప మ | గ మ ప గ మ గ రి |
| . ఇ ది వి న | రా . . . దే . | ఈ . . మా . . . | ట . . లు , . . |
| న-స నిసా రిరి గా మా | ప ద ప ప మ గా గ రి సా | స రీ సా ; | ధ నీ సా ; ॥ |
| , ఇ , ది వి . . న | రా , . దే . . . . . | ఈ . మా . | ట , లు . ॥ |

| | చరణములు | | |
|---|---|---|---|
| 1 , ప మ మ గ గ రి | స స్రీ సా సా | , స స రి రి గా | గ గా గ మ గ మ |
| , ఇ ది మ . హా . | పె ను గం గ | . ఎ వ రి . నై | న . బ . ట్టు . |
| రి-గ మ ప ద ద ప | ప మ గా రీ స ని సా | స రీ స ని సా | ధ నీ సా ; |
| . వ ద లి . న . | ప్పు . డే . పు . ట్టి | ము ం చు . . | అ . ట్టే , |
| . స స స ని దా పా | ప మ గా మా ప ద ని స | , స ని స రి రి స | స ని దా నీ సా ; |
| . బె ద రిం . చి | షు . ర . ల . . . | . దే . లిం , , చు | మి ం . , చి . |
| , మ ప ద ని సా | స స ని ద ప ప మ | గ మా ప ద ప మ | గ మ ప గ మ గ రి |
| .హృ ద యే . ఖ | న డు . నె . త్తి . | నె . క్కి . న , | టి . ం చు . . . |
| స-సనిపా రిరిగామా | ద పా గ రి సా | స రీ సా ; | ధ నీ సా ; ॥ |
| , ఇ. ది వి ,. న | రా . దే . . | ఈ . మా . | ట . లు , ॥ |

(2-వ, 3-వ చరణములను ఇదే విధమున పాడుము)

| | | | |
|---|---|---|---|
| 2. మగని నె | త్తి మొట్టి | మఱియొక్క | పగవాని |
| దగిలించు | కొనుహోం | తకారి | మూడు |
| జగముల | ప్రోగిన | భేరీ | రాళ్ల |
| దెగగోసి | పాతేటి | దేశాల | మారి ॥ |
| 3. పుట్టిన | బిడ్డల | బొట్టనుం | చియెగ |
| గొట్టిలే | దనుబలు | నీలీ | యొంత |
| గట్టైన | జూఋగు | కరాళి | . . యిది |
| మిట్ట వ | ల్లము లేని | పుట్టుగ | య్యాళి ॥ |

## 5. "విన్నవింపవే మా"

దరు :
22.

మధ్యమావతి రాగము - ఆది తాళము

{ సరిమపనిస
{ సనిపమరిస

| । 4 | ○ | ○ |
|---|---|---|
| పల్లవి | | |
| రి మ రి స సా స ని పా | రి మ రి మ ప మ | రీ రి స ॥ |
| వి న్న విం ప వే మా . | చి న్ని మ్మ . గ . | మా . . ॥ |

| । 4 | ○ | ○ |
|---|---|---|
| **అనుపల్లవి** | | |
| రి మ రి మ ప ని స రి | స స ని - ప | ప మ రి స ॥ |
| ఇ . న్నె ల దా . రి తో | ని వు డు మా | . మ న వి ॥ |
| **చరణములు** | | |
| 1. రి రి రి రి - రి రి రి స | రి మ ప మ | మ రి రి స |
| స వి న య గు జీ య ని | చ ను వ రి | య ని క ని |
| ని స రి - స స స ని ప | ని స రీ రి మ ప మ | రీ రి స |
| శి వు డు ద య ను ని ను | జే . . కొ . న్నా . | డే . . |
| రి మ రి మ పా ప ప | ప ప ప - ప | ప ని మ ప |
| భు వి నీ . భా గ్య ము | బొ గ డ త | ర మా హ రు |
| ప రి సా ని ప ని స | ప ని స ని పా ప మ | మ రి రి స ॥ |
| చె వి లో న మృ త ము | చి . . . ల్కా గ . | సు . ద్ధి వి ॥ |

2-వ, 3-వ చరణములను ఇదే మాదిరిగా పాడవలయును

| | | |
|---|---|---|
| 2. దొరల చెంతలను | ది రి గే | వా రి కి |
| జిరపుణ్యంబులు | చే రు గ | దే . |
| గ రి మ మీ అ వ రో ప | కా ర ము | గా వు న |
| మణువక రాజశిఖా | మ ణి కి మా | . మ న వి ॥ |
| 3. మా కీ కా ర్య ము | మ స ల క | చే యు ము |
| నీకు మ్రొక్కెదము | నె న రు న | ను . . |
| ఆకల్పము నిత్య | సే వ వా | టి ల్ల గ |
| జోకను సాహనుత | సో మా స్క ం ధ | మూ ర్తి తో ॥ |

దరు :
15.

# 6. " తెలుపవయ్యా "

## సావేరి రాగము - ఆది తాళము

{ సరిమపదస
{ సనిదపమగరిస

| \| 4 | ○ | ○ |
|---|---|---|
| పల్లవి | | |
| ; ప ద సా ;_సా ; స ని ద ప దా | ; ప మ ప ద ని ద | ప ద ప మ పాదప దా |
| . తె లు ప . వ . . . . . . య్యా | . మా . . . . . | మ . న . వి . . . |
| ; ప ద స రి గ రి_సా ; సనిదప దా | ,, | ,, |
| . తె లు ప . . . వ . . . . . య్యా | ,, | ,, |
| ; ప ద ని ద పమ - మగరీసరిపమ | గ రీ , ; రీ ; | సా ; ; ; \|\| |
| చి లు వ . ల . రా . . . . . . | యా . . . . . | . . . . \|\| |
| అనుపల్లవి | | |
| ; ప ద సా ;_స రి సా స రి సా | ; స రి గ రి సా | సా ; స ని ద ప దా |
| . ప లు మా . . . . . . . ఱు | . శం . . క రు | ని . తో . . . . |
| ; ప దా రి సా_సా సా స ని ద ప దా | ప మ ప ద ని ద ప మ | మ గ రీ - స రి మ ప |
| . భ . క్త వ శం . క . . . రు | ని . . . తో . . . | . . . . . . . |
| దా \|\| (తెలుప) | | |
| . \|\| | | |
| చరణములు | | |
| 1. ; ప ద పా ;_పా ప మ ద ప దా | ; ప మ ప ద ని ద | ప ద ప మ గ రి రీ |
| . చ ల ప . ట్టి . . కా . చి | . న . ట్లా . . . | యె . . . . . . |
| ; స రి ప మ గ రి - సా సా స ధి ధా | ; స రి మా మా | ప మ ప ద పా ; |
| స మ య . మిం . తై . . . న | . లే . దా . | . . . . యె . |

| 4 | ○ | ○ |
|---|---|---|
| ; ప ద సా ;-సా ; స రి సా | ; స రి గ రి సా | సా ; స ని ద ప దా |
| . త ల ప . రెం . . . డు | . జా . . . మూ | లా . . . . . . యె |
| ; ప దా రి సా - సా ; స ని ద ప దా | ప మ ప ద ని ద ప మ | మ గ రీ - స రి మ ప |
| . దా . దు ఫి ర్యా . . . . . దు | లే . . . . . . . | దా . . యె . . . |
| దా ॥ (తెలుప)<br>. ॥ | | |

(2-వ, 3-వ చరణములను ఇదేవిధమున పాడుము)

| | | |
|---|---|---|
| 2. పోడిమి | . స ము ఖ | మున |
| బోసీరు | . జే జే | లెంతైన |
| ఆడువారని | నీ . . | వైన |
| నాదరించి | సా మి | తోన ॥ (తెలుప) |
| 3. తడవు సేయక | తె | మ్మని |
| తరుణిపై | ద య చే | యుమని |
| విడిదికి రమ్మని | సా హ | భూ . . |
| విభుదైవము | తో . . . | బూని ॥ (తెలుప) |

దరు:
51.

## 7. "పొలతి ఇంతైనా"

### పంతువరాళి రాగము - ఆది తాళము

{ సరిగమపదనిస
{ సనిదపమగరిస

| 4 | ○ | ○ |
|---|---|---|
| పల్లవి | | |
| ; స రి గా ప మ - గా గా రీ రీ | సా ; ; - పా | పా ప మ - గ మ గ రి |
| . పొ ల తి యిం . తై , నా ద | య . . పు | ట్టు వ . ట . వే , |
| స ని - స రి గా ప మ - గా గా రీ రీ | సా ; ; ; | ; ; ; ; ॥ |
| . . పొ ల తి యిం . తై . నా ద | య . . . | . . . . ॥ |

| । 4 | O | O |
|---|---|---|

## అనుపల్లవి

| | | |
|---|---|---|
| ; ఫ ద పా దా - స ని సా స ని స రి | సా ; ; ; | ; ; ; ; |
| . హా ల హా ల ము . తో బు . ట్టి . | న . . . | . . . . |
| ; ప ద పా దా - స ని సా స ని స రి | సా ; ; - సా | ని ద ప మ గ మ గ రి |
| . హా ల హా ల ము . తో బు . ట్టి . | న . . అ | న్నె . కా . ని . కి . |
| స ని ॥ (పొలతి)<br>. . ॥ | | |

## చరణములు

| | | |
|---|---|---|
| 1. ; స రి గా ప మ - గ మ గా రీ రీ | సా ; ; - పా | పా ప మ - గ మ గ రి |
| . చె ల్లె లి యి . ల్లి . కొ ద్ది చే | సి . . మె | ల్ల నె . యొ . జ్జ . |
| స ని - ప ద పా దా - స ని సా స ని స రి | సా ; ; - సా | ని ద ప మ - గ మ గ రి |
| . . ప . ల్లి వ పా . ణి బ . ట్టి . | న . . పా | ప . జా . తి . కి . |
| స ని ॥ (పొలతి)<br>. . ॥ | | |

(2-వ, 3-వ చరణములను ఇదే రీతిగా పాడవలెను)

| | | |
|---|---|---|
| 2. కూ రి మి త మ్ము ల మీ | ది . . కొం | డె గా ని కి రే |
| ల - దూ రి నె ల త ల నే | చే . దో | స కా రి కి ॥ (పొ) |
| 3. చా న వీ ని వే డు ట చా | లు . . చా | లు నే పో వే |
| మే ను దె లి య ని వా | ని . . మే | న మా పు కు ॥ (పొ) |

ద్విపద.
28.

## యదుకులకాంభోజి రాగము - ఆది తాళము
(ఖండగతి)

స రి మ ప ద స
స ని ద ప మ గ రి స

| | | |
|---|---|---|
| ప ద సా స స ని దా పా ప - ప ద స పా మ గ గ రి రి | స స రీ రి-రి రి ప మ గా రీ | సా స సా సా సా , |
| ఓ . దీ న మం . . దా ర యో . న గా గా . ర . . | ఓ . ద యా సా . గ . ర . | యో శు భా కా ర . |

(మిగత అడుగులను ఇదే విధముగా పాడుము.)

| | | |
|---|---|---|
| వా మా క్షీ గౌ రి దే వ ర రా క గో రి | కా ము ని చే దూ లి | గా లి చే సో లి |
| క ర గు చు న్న ది చా ల క లి గి యు వే ళ | క ల యు రా వ య్య ళ ం | క ర చ క్క న య్య |

# 8. "ఏలుకోవయ్యా"

దరు :
17.

సౌరాష్ట్రి రాగము - మిశ్రచాపు తాళము

సరిగమపదనిస
సనిదాపమగమరీస

| | | | |
|---|---|---|---|
| | పల్లవి | | |
| సా , స ని ధా | స రీ మ గ మా గ రి | రీ , పా ప మ | గ మా మ గ రీ |
| ఏ . లు . కో | వై . య్య . . . . | . . చ క్క . | న . య్య . . |
| ద దా సా సా | స ని దా ; ని ద పా | పా , ద ప ప మ | గ మా గ రి రీ |
| తా . ళ లే | ద . . . య్య . . | మా . . . . . | బా . ల . . |
| సా , స ని ధా | స రీ మ గ మా గ రి | రీ , పా ప మ | గ మా గ రి రీ |
| నే . లు . కో | వై . య్య . . . . | . . ఇం త . | త . డ . . |
| సా , స ని ధా | స రీ మ గ మా గ రి | రీ , ; ; | సా , ; ; ॥ |
| వే . ల . రా | వై . య్య . . . . | . . . . . | . . . . ॥ |
| | అనుపల్లవి | | |
| దా , సా సా | స సా స రి సా | దా , సా సా | స ని దా ; ని ద పా |
| ఏ . లు కో | శం . క . ర | కా . ల గ | ర్వ . . . హ . ర |
| దా , సా సా | స ని దా ; ని ద పా | పా , ద ప ప మ | మ గ మా ; గ రి రీ ॥ |
| ఫా . ల లో | చ . న . హ . ర | లీ . లా . వి . | హా . . . ర . . ॥ |
| | | | (ఏలుకో) |
| | చరణములు | | |
| 1. ప పా పా ప మ | మ గ మా ; గ రి రీ | స రీ మ గ రీ | స సా స ని ధా |
| మొ ల క తె . | మ్మె . ర . ల . కు | గు లు కు . తు | మ్మె ద ల . కు |
| స ని ధా ; ధా సా | స ని సా ; రి స రీ | స రీ గ మ ప మ | పా , ద ద పా |
| త . ళు . కు వె | న్నె . ల . ల . కు | ను లు కు . ర . | చా , ల . . |
| ద దా సా సా | స సా స రి సా | ద దా సా సా | స ని దా ; ని ద పా |
| మె ల కు వ | దే . ని . య | లొ లు క గ | క . ల . క . ల |
| ద దా సా సా | స ని దా ; ని ద పా | ప పా ద ప ప మ | మ గ మా ; గ రి రీ ॥ |
| ప లు కు రా | చి . లు . క . ల | క ళు కు . మా . | బా . . . ల . . |
| | | | (నేలుకో) |

| | | | |
|---|---|---|---|
| | | | |

(2-వ, 3-వ చరణములను ఇదే విధమున పాడుము)

| | | | |
|---|---|---|---|
| 2. మా రు రా | యి డి కె ం త | బా రు రా | శ య్యా ను |
| జే రు రా | నీ పే రు | చీ రు రా | చా ల |
| మీ లు రా | తి రి య ని | దూ రు రా | చె లు ల ను |
| గో రు రా | వి రు ల ను | గే రు రా | బా ల (నేలుకో) |
| 3. సో లు రా | వ ల పు న | దూ లు రా | వి ర హా బ్ధి |
| దే లు రా | మ ము బ తి | మా లు రా | చా ల |
| మే లు రా | యీ వ గ | చా లు రా | స తి జ వ |
| రా లు రా | లే దీ గె | బో లు రా | బా ల ॥ (నేలుకో) |

# 9. "సింగారంపు పల్లకి"

దరు : 29.

శంకరాభరణ రాగము - మిశ్రచాపు తాళము

{ సరిగమపదనిస / సనిదపమగరిస }

| | | | |
|---|---|---|---|
| | | | |

| | | | |
|---|---|---|---|
| | పల్లవి | | |
| 1. , స రి గా గ మ | మ గ రి రి స స ని | స రీ స ని ధ ని | సా , మ గ గ రి |
| . సిం గా రం పు | ప . . ల్ల . కి . | చె లు వు . జూ డ | వే . . . . . |
| 2. సా - సస గా మపాప | మ గ రి రి స స ని | స రీ స ని ధ ని | సా , ; ; ॥ |
| సిం గా రం . పు | ప . . ల్ల . కి . | చె లు వు . జూ డ | వే . . . . ॥ |
| | అనుపల్లవి | | |
| 3. , మ ప ద ని సా | సా స ని దా పా పా | మ - మ గ మా ప ద ప మ | గ మ పా ; గ మ గ రి |
| . స ం గీ . త | మే ళ . . ము తో | ను స . న్నుతిం చీ . | ని . దే . వు . ని . |
| స ॥ ॥ (సింగారంపు) | | | |

## చరణములు

| | | | |
|---|---|---|---|
| 1. , మ గ మా పా పా | ప పా పా ప మ | ప సా స ని దా ప మ | గ మ ప గ మ గ మ |
| . జి . గి మించు | జ ల పూ త . | జీ . ని . . ప . | న్నం . . గ . ము . |
| రి - గ మ ప ద ప మ | గ మ ప - గ మ గ రి | స - పా ప మ గా మ గ రీ | గ మ పా ; ; ; |
| . బిగువు . నిం . | డు బు . రు . సా . | . పిం జె . . లు . . | ను . . . . . |
| , మ ప ప మ గా మా | ప ద ని సా సా | , స ని స రి రి స | సా స ని దా నీ సా |
| . నిగని . గయ | ను . . ప చ్చి | . ప గ డం . . పు | దం . . . డి యు |
| , మ ప ద ని సా | ద ని స ని దా పా ప మ | ప సా స ని దా ప మ | గ మ పా ; గ మ గ రి |
| మ గ రా . ల | ని . గ . . రా ల . | మం చి . . చ . | ట్ట . ము . గ . ల . |

స ॥
, ॥ (సింగారంపు)

2-వ, 3-వ చరణములను ఇదే విధమున పాడుము.)

| | | | |
|---|---|---|---|
| 2. చి రు త ప | చ్చ ల గ చ్చు | చే సి న | త బు కి డి |
| కు రు విం ద | ము ల కీ లు | కొ ను గు బ్బ | లు . . |
| జ రి గ కం | ద న ల్లి న | జ మి లి న లి | దిం డు లు ను |
| ఒ ఱ గు బి | ళ్ళ లు ప ట్టు | కి ఱు లు బి | ళ్ళ లు గ ల ॥ |
| 3. స రి జీ ని | కు ట్టు ల | స గ లా త్తి | మె త్త లు |
| హా రి నీ ల | ము ల ను క | త్తె ర కా | ళ్ల ను |
| హు రు ముం జి | పూ స ల | నొ ఱ పై న | కు చ్చు లు |
| ప ర గ గు | రా ళ ము | ప ట్టు తో ర | ణ ము లు గ ల ॥ |

# 10. "కమలాయతాక్షిరో"

దరు :
20.

## భైరవి రాగము - ఆది తాళము

{ సరిగమప*దనిస
{ సనిదపమగరిస

| \| 4 | O | O |
|---|---|---|
| పల్లవి | | |
| ; రి రి సా సా-నీ సా రి స స ని ని ద | ద ప - స ని ని ద పా | ప గ మ ప మ గ రీ |
| . క మ లా య తా . . . క్షి . రో . | . . క ను గొ న వే | నే . టి . విం . త |
| సా - స రి స ని ధా-నీ సా రి గ మ ప ద ప | ప మ గా రీ ; | సా ; ; ; ॥ |
| క ను గొ న వే నే టి విం . . . . . | త . . . . | . . . . ॥ |
| అనుపల్లవి | | |
| ; ప మ పా ద ని-నీ సా సా సా | ; ని రి సా , ని | ని ని ద ప - ప మ పా |
| . అ మ రు లీ . ఖ ని కూ డి | . గ ము సే . యు | విం. . . త . లు |
| ద ని ॥ (కమలాయ) | | |
| . . ॥ | | |
| చరణములు | | |
| 1. ; ప ప దా పా-పా ; ప ద నీ | ; - ద ని సా సా | నీ సా రి స స ని ని ద |
| . క ల వా డు గ . ప్మ . ని | . క పు రం పు | వి డ . . మీ . య . |
| ద ప - ప మ ని ని ద ప - మ గ మ ప మ గ గ రి | సా - రి గ మా మా | ప మ ప ద పా పా |
| . . ఖ ల వై . రి . కా . . . కాం జీ . | . ఖ . . ట్టి | రా . . . గ . |
| ; ప మ పా దా-నీ నీ సా సా | ; నీ , స రీ | సా స ని ని ద పా |
| . మ ల య జ ప వ మ డు | . మం చి సు | ర టి . వీ . వ |
| ; ని గా రి సా-నీ స ని ని ద పా | ; స నీ ద పా | మ గ రి గ మ ప ద ప |
| . న ఖ వ వి ను తి . సే . య | . వె ల య వ | చ్చు . దే . వు . ని . |
| ద ని ॥ (కమలాయ) | | |

| । 4 | ○ | ○ |
|---|---|---|

(2 - వ, 3 - వ చరణములను ఇదే విధమున పాడుము)

| | | |
|---|---|---|
| 2. గ రి మ జ ము డు కు ం చె | క త్తి కే | దె ము బూ న |
| వ రు ణు డు చ లు వ పా | వ డ లు | వే య |
| గు రి కా డై న చ ం ద్రు డు | గొ డు గు ను | బ ట్ట గ ను |
| ధ రి యి ం ప సొ ం పు న | ద న రు దే | వ దే వు ని ॥ |
| 3. గ రు డ కి న్న ర య క్ష | గ ం ధ ర్వ | ప తు లె ల్ల |
| ము రు పు మి ం చి న గా న | ము లు చే | . . య గ |
| స ర స ర ం భా దు లు | జ త గూ డి | న టి యి ం ప |
| హ రి తో న వ్వు చు వ చ్చు | వ ర సా హే ం | ద్రు దే వు ని ॥ |

## 11. "కదలింపకురోయి"

దరు : 15.

నాదనామక్రియ రాగము - ఆది తాళము

{సరిగమపదని
{నిదపమగరిసని

| । 4 | ○ | ○ |
|---|---|---|
| పల్లవి | | |
| ; స రి మా మ మ - మ గ మా గ రి రీ | సా - గ మ ప ద ప మ | గ మ ప మ - గ మ గ రి |
| . క ద లిం ప కు రో . యి ప . ల్ల | కి గ ద ల . నీ కు | రో . యి . చా . ల . |
| స ని - స రి మా మ మ - మ గ మా గ రి రీ | సా ; ; ; | ; ; ; ; ॥ |
| . . క ద లిం ప కు రో . యి ప . ల్ల | కి . . . | . . . . ॥ |
| అనుపల్లవి | | |
| ; ప ద దా దా - పా ప మ ద ప దా | పా ప మ పా దా | ప ద ప మ గ మ గ రి |
| . మృ దు వై న జం గ . మ . య్యా | మే ను . నొ చ్చీ | ని . . . అ . అ . |
| స ని ॥ | | |
| . . ॥ (కద) | | |

| \| 4 | O | O |
|---|---|---|
| చరణములు | | |
| 1. ; స రి మా మా - మ గ మా గ రి రీ | సా - గ మ ప ద ప మ | గ మ ప మ - గ మ గ రి |
| . హ రు వు గ మె . ల్ల మె . ల్ల | నె య డు గు . లి డ | రో . యి . మా , , , |
| సా - ధ ద దా ద ద - పా ప మ ద ప దా | పా ప మ పా దా | ప ద ప మ గ మ గ రి |
| . పు ర వై రి కి బ ద్ధ . లి . క | బు ట్టి . బో య్యా | ని , . . . ఆ . ఆ . |
| స ని ॥ (కద) | | |

(2 - వ, 3 - వ చరణములను ఇదే విధమున పాడుము)

| | | |
|---|---|---|
| 2. మ ర లి భు జ ము ల ద ం | డె - మా చ క్ర వ ల | దో యి - యి ం ద్ర |
| హ రి వి రిం చ్యా ది స న్ను తు | డ ల య బో య్యా | ని - ఆ ఆ (కద) |
| 3. తి న్న గ న డ వ నీ య రో | యి - తీ వ ర మే ల | రో యి - కు క్షి |
| ను న్న బ్ర హ్మా ం డ ము లె ల్ల | మా గ బో య్యా | ని - ఆ ఆ (కద) |

# 12. "పా దా వ ధా న ము"

దరు :
51.

పంతువరాళి రాగము - ఆది తాళము

సరిగమపదనిస
సనిదపమగరిస

| \| 4 | O | O |
|---|---|---|
| 1. ప ద పా ; మా - గా ప మ గ రి స ని | సా గ రి గా - మా | పా మా దా ప మ |
| పా . దా . వ ధా . . . న . ము . | పా . ద గ మ | న ము బ హు . |
| పా దా పా - సా ; స ని రీ సా | పా స ని దా ప మ | మ ద ప మ గ రి గ మ ॥ |
| ప రా . కె . చ్చు . రి క | దే వా . . ది . | దే . . . వ . . . ॥ |

(మిగత అడుగులను ఇదే విధమున చేరికగా పాడుము)

| \| 4 | ○ | ○ |
|---|---|---|
| 2. పా దా ం బు జ ము ల | ము ను లు - పూ జిం | చే రు . బ హు |
| ప రా కె చ్చ రి క | దే వా ది | దే వ ॥ |
| 3. ఇ ది గో యి ం ద్రు (డ న లు | (డి ది గో శ | . మ ను డు |
| ప రా కె చ్చ రి క | దే వా ది | దే వ ॥ |
| 4. ఇ ది గో పు ణ్యా జ ను | (డి ది గో జ | లే శు (డు |
| ప రా కె చ్చ రి క | దే వా ది | దే వ ॥ |
| 5. ఇ ది గో గ ం ధ వా హు | (డి ది గో | ధ నే శు (డు |
| ప రా కె చ్చ రి క | దే వా ది | దే వ ॥ |
| 6. ఇ ది గో యీ శా ను | (డి ది గో | గీ ర్వా ణు లు |
| ప రా కె చ్చ రి క | దే వా ది | దే వ ॥ |

# 13. "ఎంత వేడుకలాయె"

దరు :
51.

పంతువరాళి రాగము - జంప తాళము

{సరిగమపదనిస
{సనిదపమగరిస

| | | | |
|---|---|---|---|
| | పల్లవి | | |
| . ప ప ప మ | గ మ గ రి స | ప రి గ గ మ | ప మ ప మ గ రి_స |
| . ఎం త వే . | డు క లా . యె | నీ . ప డ క | యి ల్లు చూ . . . ద . |
| గ మ _ ప ద ప మ | గ మ గ రి స | సా , , , | , , , , , ॥ |
| . . నెం త వే . | డు క లా . యె | . . . . | . . . . . ॥ |

| | | | |
|---|---|---|---|
| | అనుపల్లవి | | |
| , స స స స | స ని ద ని స | స స ని ద ప | ప మ - ప మ గ రి-స రి |
| . కం తు ద మ | ను న కు యో . | గ్య ము వ హిం | ప గ ను . . . . . |
| గ మ ॥<br>. . ॥ (ఎంత) | | | |
| | చరణములు | | |
| 1. ప ప ప పా | ప ప ద ప మ | ప ద ని ద ని | స ని ని ద ప |
| ప సి ఁడి ని | గ్గు ల మి స . | మి స లా . డు | కు . ద్య ము లఁ |
| స స స స ని | ద ని ద ప మ | స ని ద ప మ | గ మ గ రి స |
| బొ స ఁగ ప్రా . | సి న జ ల . | పూ . ఁత చి . | త్త రు లఁ . . . |
| ప ప పా ద | స ని దా ని స స | స ని స రి స | స ని దా ని స స |
| బ స కెం పు | ప . గ డ ం పు | ప లు తో . ర | బ ం . . ధ ము ల |
| స ని స రి స | స ని దా ని స స | స స ని ద ప | ప మ-ప మ గ రి-స రి |
| న స మా . న | వ . . జ్ర ము ల | న మ రు త లు | పు ల ను . . . . . |
| గ మ ॥<br>. . ॥ (ఎంత) | | | |

(2-వ, 3-వ చరణములను ఇదే విధమున పాడుము)

| | | | |
|---|---|---|---|
| 2. చె ల గు ర | త్న ము ల గు | చ్చి న తో ర | ణ ం బు ల ను |
| న ల రు వ | చ్చ ల మి ం చు | న న టి క ం | బ ము ల |
| వె ల హొ చ్చు | వె లి పు ట్ట | ము ల మే లు | క ట్టు ల ను |
| ల లి త ము గ | ము త్తె ము ల | ర ం గ వ | ల్లు ల ను ॥ |
| 3. కు రు వి ం ద | మ ణు ల చ | ప్ప ర కో ళ్ల | మ ం చ ము లఁ |
| బ ర గు మె | త్త ల ను హం | బ ట్టు త ల | గ డ ల |
| వ రు స క | స్తూ రి జ | వ్వా జి చ ం | ద న ము ల |
| దొ ర యు పు | వ్వు ల ది వ్య | ధూ ప వా | స న ల ॥ |

# 14. "ఇదిగో కొలువైయున్నది"

దరు :
చౌక కాలము]
29.

కురంజి రాగము - ఆది తాళము

{ సనిసరిగమపద
{ దపమగరిసనిస

| । 4 | ○ | ○ |
|---|---|---|
| పల్లవి | | |
| ; స రి గా మా - మ గ గ రి స ని నీ | సా ; ; - గ మ | పా ప మ - గ మ గ రి |
| . ఇ ది గో కొ లు . వై . యు . న్న | ది . . హి మ | గి రి . కు . మా . |
| స ని - స రి గా మ పా మ - మగగరి స ని నీ | సా ; ; - గ మ | పా ప మ - గ మ గ రి |
| రి . ఇ ది గో కొ . . లు . వై . యు . న్న | ది . . - హి మ | గి రి . కు . మా . |
| స ని - ,, ,, | సా ; ; ; | ; ; ; ; ॥ |
| రి , - ,, ,, | ది . . . | . . . . ॥ |
| అనుపల్లవి | | |
| ; మ ప మ గ మా - పా పా పా పా | ; మ గ మా ప మ | గ మ ప మ గ మ గ రి |
| . మ ద న , హ రు ని రా క | , మ ది నీ . . | వే . శ . గో . రి . |
| స ని ॥ (ఇదిగో) | | |
| . . ॥ | | |
| చరణములు | | |
| 1. ; స రి గా మా - మ గ గ రి స ని నీ | సా ; ; - గ మ | పా ప మ - గ మ గ రి |
| . జ ల క ము లా . డి . హె చ్చై . | న . . జ రి | గ చీ . ర . గ . |
| స ని - స రి గా మా - మ గ గ రి స ని నీ | సా ; ; - గ మ | పా ప మ - గ మ గ రి |
| ట్టి . - కు లు కు ము త్యా . ల . స . రు | ల . . గు రు | ల మీ . వ . జు . |
| స ని - మ ప మ గ మ రి - గా మా పా ప మ | పా ; ; - మ గ | మా ప మ గ మ గ రి |
| ట్టి . - నె ల వం క , జో ల్ ను దు . | ట . . ని . | గ్గు గ ల య . . . |
| స ని - స స రి గ గా - గా గా మ గ మా ప మ | పా ; ; మ గ | మా ప మ - గ మ గ రి |
| ట్టి . - తి ల క . ము ది ద్ది ప . లు . . | కు . . చి లు | క జే . త . బ . |
| స ని ॥ (ఇదిగో) | | |
| ట్టి . ॥ | | |

| | 4 | O | O |
|---|---|---|

(మిగత చరణములను ఇదే విధముగా పాడుము.)

| | | |
|---|---|---|
| 2. బ ం గ రు పా ప ట బో | ట్టు . . ప | చ్చ ల బు గ డ |
| లు - ర ం గై న రా వి రే క | లు . . ర | త్నా ల బ వి ర |
| లు - శృ ం గా ర ం పు వ జ్ర ము | ల . . జే | సి న క మ్మ |
| లు - స ం గ తి గ ద రి యి ం | చి . . శం | క రు ని యి ల్లా |
| లు (ఇదిగో) | | |
| 3. ము రు పు ము త్తె ం పు ము ం గ | ర . . మో | హ న మా లి క |
| లు - మె ఱు గు చిం దు స ర ము | లు . . మ | న్న ల తీ గ |
| లు - స ర పె ణ లు ప త క ము | లు . . స ర | స హా ర ము |
| లు - చి ఱు త కెం పు ల కు తి కం | టు . . చె ల | గ జ వ రా |
| లు ॥ (ఇదిగో) | | |
| 4. క ం క ణ స ర ము | లు . . గొ | డ స రా |
| లు - క ం క ణ ము లు స ం కు | లు . . గా | జు లు ం గ రా |
| లు - పొ ం కై న స ం ది దం డ | లు . . పొ న | గ కే యూ రా |
| లు - కొ ం క క త స ర మే | న . . గు ణ | వ ం తు రా |
| లు ॥ (ఇదిగో) | | |
| 5. చి ఱు గ ం ట లు నొ డ్డా ణ | ము . . జి గి | లి మొ ల ఘూ |
| లు - కు రు వి ం ద ము ల గ జ్జె | లు . . కొ మ | రై న య ం దె |
| లు - పౌ ర ల ని పి ల్లా ం డ్లు కు లు | కు . . బొ | చ్చి రి కా య |
| లు - వ ర గ సా హే ం ద్రు దే వు | ని . . భా | గ్య వ ం తు రా |
| లు ॥ (ఇదిగో) | | |

# 15. "అమరపతి మ్రొక్కె"

దరు :
8.

ఘుంటా రాగము - జంప తాళము

{సగరిగమపనిస
{సనిదపమగరిస

| | | | |
|---|---|---|---|
| | | | |
| 1. పదపా_మాపదపా | మ గ గ రి స | సా గ గ రి | సా సా స |
| అ . మ ర ప . తి | మ్రొ . క్కె . . | ఎ చ్చ రి క | ప రా కు |
| గ గ మ మ ప | మూ ప మ గా రీ | గా మ ప ద | పా పా ప |
| ఆ న లు డు . | మ్రొ క్కె . . . | ఎ చ్చ రి క | ప రా కు ॥ |

(మిగత అడుగులను ఇదే మాదిరి పాడుము)

| | | | |
|---|---|---|---|
| 2 జ ము డు | మ్రొ క్కె | ఎ చ్చ రి క | ప రా కు |
| చ ను వు న నై | రు తి మ్రొ క్కె | ఎ చ్చ రి క | ప రా కు ॥ |
| 3. జ ల వి భు డు | మ్రొ క్కె | ఎ చ్చ రి క | ప రా కు |
| ధ న దు డు | మ్రొ క్కె | ఎ చ్చ రి క | ప రా కు ॥ |
| 4. ఈ శా ను | డు మ్రొ క్కె | ఎ చ్చ రి క | ప రా కు |
| ఇ త ర దే వ త లు | మ్రొ క్కె ద ర మ్మ | ఎ చ్చ రి క | ప రా కు ॥ |
| 5. దా సు లు | ము ను లు | మ్రొ క్కె ద రు | ప రా కు |
| శ్రీ సా హ | వి ను త | దే వ రా | ణి ప రా కు ॥ |

# 16. "నీవేదైవ శిఖామణి"

దరు
17

సౌరాష్ట్రి రాగము - ఆది తాళము

సరిగమపదనిస
సనిదాపమగమరీస

| \| 4 | ○ | ○ |
|---|---|---|
| పల్లవి | | |
| 1. ; ద ద సా ; - స ని దా ని ద పా | మా షా దా పా | మా ; గ రి రీ |
| . నీ . వే . దై . . వ . శి | ఖా . మ ణి | నీ . . . వే |
| ; సా, ని ధా - సా రీ గ మ ప మ | గా రీ రీ ; | సా రీ గ మ పా |
| . దే . వ చి దా . నం . . . | దా . . . | . . . . . |
| 2. దా - ద ద సా రి స సా - స ని దా ని ద సా | మా పా ని ద ద ప | ప మ ప గ గ రి రీ |
| . నీ . వే . . . దై . . వ . శి | ఖా . మ . ణి . | నీ . . . . . వే |
| ; సా, ని ధా - సా రీ గ మ ప మ | గా మా మ గ రీ | సా ; ; ; ‖ |
| . దే . వ చి దా . నం . . . | దా . . . . | . . . . ‖ |
| అనుపల్లవి | | |
| .. ద ద సా ; - సా సా రీ ; | ; స సా రి సా | సా ; స ని దా |
| . నీ . వే . నా . పె . | . న్ని ధి క రు | ణా . . . . |
| పా - ద ద సా ; - స ని దా ని ద పా | పా ; ద ద ప మ | మ గ రీ - స రి గ మ |
| . . ని . . ధి . . . . . . . | శో . . మా . . . | స్కం . . దా . . . |
| పా ‖ (నీవే) | | |
| . ‖ | | |
| చరణములు | | |
| ; ని దా ప పా - మా మా ప గ రీ | సా రీ గా రీ | సా ; స ని ధా |
| . క ద ల ని త్రి పు ర . మ | హా . . ట | వి . . . . |
| ; ధ ధ సా ; సా రీ గ మ ప ద | నీ , ద పా ; | ; ; ; ; |
| . కా . లా . గ్ని యు నీ . . . | వే . . . . | . . . . |

| \| 4 | ○ | ○ |
|---|---|---|
| ; ద దా స సా - స ని దా ని ద పా | మా పా దా పా | మా మా గ రి రీ |
| . మ ద ను ని రూ . . ప . ప | యో . ని ధి . | గ ల చి . న |
| ; సా , ని ధా - సా రీ గ మ ప మ | మా ; గ రీ , ; | సా ; ; ; |
| . మం ద ర - గి రి నీ . . . | వే . . . . . | . . . . . |
| ; ని దా ప పా - మ గ మా మ గ రీ | సా రీ గా మా | పా ; పా మా |
| . బె ద ర ని గ . జ ద . ను | జా . ధ ము | నె . త్రి కి |
| ; పా , ప మా - దా దా నీ ; | సా ; ; ; | ; ; ; ; |
| . బె . ద్ద పి డు గు నీ . | వే . . . | . . . . |
| ; ద దా స సా - సా రీ గా మా | గా రీ రీ సా | సా సా నీ దా |
| . గ దు ము చు ది రి గే . | య ం ధ కు | ని కి ల య |
| ; దా , స సా స ని దా ని ద పా | పా ; ద ద ప మ | మ గ రీ స రి గ మ |
| . కా , ల య ము . డు నీ . . | వే . . . . . | . . . . . . . |
| పా ॥ (నీవే)<br>. ॥ | | |

(మిగత చరణములను ఇదే విధమున పాడుము)

| | | |
|---|---|---|
| 2. ఘో ర శ ప న వ | ఞో గి రి | ను గ్గు గ |
| గొ ట్టి న ప వి నీ | వే . . . | . . . . |
| నా ర సిం హ బీ | ర మ్మ ణ | చి న యు |
| స్న త శ ర భ ము వీ | వే . . . | . . . . |
| ఘో ర న గ ర శ ము | క బ ళిం | చి న వె ను |
| భూ త నా థు ఁ డీ | వే . . . | . . . . |
| కో రి మి తోఁ గొ లి | చి న వా | ర ల ము ను |
| గొం గు ప సిం డి యు | నీ . . . | వే . . . ॥ |

| \| 4 | ○ | ○ |
|---|---|---|
| 3. చి ఱు త త ప సి పా | ల సు వి ల | సి లు స ం |
| జీ వ క ర ణి సీ | వే . . . | . . . . |
| హ రి వా స వ బ్ర | హ్మా ది దే | వ త ల |
| కా ధా ర ము సీ | వే . . . | . . . . |
| గ రి మ తో డ ని జ | భ క్తు ల . | పా లి టి |
| క ల్ప త రు వు సీ | వే . . . | . . . . |
| గు ఱు తు గ భో స ల | సా హ న | రే ం ద్రు ని |
| కు ల దై వ ము సీ | వే . . . | . . . . ॥ |

# 17. "జయమంగళం"

దరువు

8

ఘంటా రాగము - ఝంప తాళము

సగరిగమపనిస
సనిదపమగరిస

| | | | |
|---|---|---|---|
| | పల్లవి | | |
| ద ప మ ద ప | మ గ గ రి స | స స గ గ రి | సా స సా ॥ |
| జ య మ ం గ | ళం . ని . త్య | శు భ మ ం గ | ళం . . ॥ |
| | చరణములు | | |
| 1. ద ప మ ద ప | మ గ గ రి స | స స గ గ రి | సా స స స |
| మొ ల క చ ం | దు రు పూ . వు | గ ల వే . ల్పు | రా య ని కి |
| గ గ మ మ మ | మ ప ప మ గా రీ | గ గ మ ప ద | పా ; , |
| తొ లు కు ( జూ | పు ల గ . . ట్టు | దొ ర ప . ట్టి | కి . . |
| గ గ మ గ మ | ప ప దా ప | మ మ ప ద ప | మ ప ప మ గా రీ |
| చి లు క బా . | బా . రౌ తు | బి లు కు మా . | ర్చి న వా . . ని |
| మ మ ప ద ప | మా ప ద ప | మ గ రి స స | పా . . , ॥ |
| క ల ర తొ లి | జే జే . ల | న ణ (చు చె లి | కి . . . ॥ |

| | | | |
|---|---|---|---|

(2 - వ, 3 - వ చరణములను ఇదే విధమున పాడుము)

| | | | |
|---|---|---|---|
| 2. ప ర మ ము ని | వి ను తా ను | భా వు ని కి | దే వు ని కి |
| మ ద నా ర్తి | హ ర ణ చ ణ | మ తి కి స తి | కి . . . |
| క రు ణా ర | సా ప గా | కా ము ని కి | సో ము ని కి |
| స ర స గ తి | కో మ ల కు | శ్యా మ ల కు | ను . . . ॥ |
| 3. క ద లి రా | దొ న ( బూ ను | కా ల స ం | హా రు ని కి |
| వె డ ద వే | న లి దా ల్చు | వి పు ల కు చ | కు . . . |
| ను డి వో ని | చ దు వు లీ | నె డు హా ర | ము ల వా ని |
| క డ ర సా హ | నృ పు (బ్రో చు | న ం బి క కు | ను . . . ॥ |

# 18. "ఆరగింపవయ్య"

దడవు
15.

నాదనామక్రియ రాగము - ఆది తాళము

{సరిగమపదని
{నిదపమగరిసన్ని

| ।4 | ○ | ○ |
|---|---|---|
| పల్లవి | | |
| ; సా ని స రీ - గా గ మ గా రీ | సా ; ; గ మ | పా ప మ - గ మ గ రి |
| ఆ . ర గిం ప . . . ప . | య్య . . (మొ . | క్కె . . మ . య్య . |
| స ని - సా ని స రీ - గా గ మ గా రీ | సా ; ; - గ మ | పా ప మ. గ మ గ రి |
| . . . ఆ . ర గిం ప . . వ . | య్య . . మా . | య . . య్య . . . |
| స ని - సా ని స రీ - గా గ మ గా రీ | సా ; ; ; | ; ; ; ; ॥ |
| . . ఆ . ర గిం ప . . వ . | య్య . . . | . . . . ॥ |

| \| 4 | O | O |
|---|---|---|
| **అనుపల్లవి** | | |
| ; మా , ప మా - మా మా మా ప మ | గా గ మ గా రీ | సా స ని స రి గా |
| . కూ . రి మి గౌ . రి తో . | కొం డ . పీ టి | జం గ . మ . య్యా |
| రీ ‖ (ఆర) <br> . ‖ | | |
| **చరణములు** | | |
| 1. ; స నీ స రీ - గా గ మ గా రీ | సా ; ; - గ మ | పా ప మ గ మ గ రి |
| తి రు వి స ము లు . పొం గ | ళ్లు . . తిం | మ న . ము . లు . |
| ప ని - స రీ ష మా - మా మా మా ప మ | గ గ మా గా రీ | సా స ని స రి గా |
| ను . వ రు గు లు నే తి బూ రె లు | మె రు గు దో సె | లి డ్డె . న . లు |
| రి ‖ (ఆర) <br> ను ‖ | | |

(మిగత చరణములను ఇదే విధమున పాడుము)

| | | |
|---|---|---|
| 2. ఊ ర గా య లు కూ ర | లు - నౌ లు | చు ప ప్పు లు |
| ను - సా ర ఫ ల ము లు కం డ | చ క్కె ర లు | క్కె ర లు ‖ |
| 3. క ల వం ట క ము లు పా య స | ము - క ల | మా న్న ము లు |
| ప ర మా న్న ము లా న వా లు | పం చ దా ర లు | తే నె లు ‖ |
| 4. పొ లు పై న ధ ధ్యో ద న | ము . పు ళి | హో ర లు మ |
| మె ల కు మీ గ డ పె రు గు | మే లై న సొం | రి మ జ్జి గ ‖ |
| 5. క మ నీ య ప రి మ ళ యు | త గం . | గా జ ల ము |
| గ మ గ మ ని వా సిం చు | క పు రం పు | వి డె ము లు ‖ |

# 19. "లాలి లాలయ్య లాలి"

దరు : 22.

మధ్యమావతి రాగము - జంపె తాళము

{ సరిమపనిస
{ సనిపమరిస

| | | | |
|---|---|---|---|
| | పల్లవి | | |
| నీ స రి | రి రి స రి మ | రీ సా , | ని స రీ స ని ప |
| లా లి లా | ల . య్య లా . | లి . . | . . . . . . |
| నీ స రీ | రి రి స రి మ | రీ సా , | , , , , , ॥ |
| లా లి లా | ల . య్య లా , | లి , . | . . . . . ॥ |
| | అనుపల్లవి | | |
| మా మ రి మ | ప ప ప ప ప | పా ప ప ప | ప ని మ ఘ ప |
| లా లి వృ ష | భ తు ర్గం . గ | లా లి భ ఞ | భ ం , . గ |
| పా రి స స | స ని పా నీ స | ప ని స ని ప ప మ | మ రి రి రి స ॥ |
| లా లి క రు | ణా . . పాం గ | లా . . . లి ధ వ | ళా ం గ . . ॥ |
| | చరణములు | | |
| 1. రి రి రి రి రి | రి రి రి రి స | రీ ప ప మ | రీ రీ స |
| చ ను వు పె న | గొ న సా . హ | శౌ రి , క | డు బా ళి |
| ని స రి సా | స స స ని ప | ని స రీ రి | ప మ రీ స |
| ద న ర (జే | సి న మే . టి | త్యా . గే ళ | లా . లి . |
| రి మ రీ మ | పా ప పా | పా పా ప | పా ని మ ప |
| న న బో ణు | లం చ ణా | నం దా బ్ధి | దే . . లి |
| ప రి సా స | ని ప నీ స | ప ని స ని ప ప మ | మ రి రి రి స ॥ |
| వి ని పిం చె | ద రు నీ కు | వి . ను . చ ం ద్ర | మౌ . ళి . . ॥ |

(మిగత చరణములను ఇదే విధమున పాడుము)

| | | | |
|---|---|---|---|
| 2. చె లి య ల కు | ఝా డ గ | న్ను ల పం డు | వా యె |
| చ లి గ ట్టు | ప ట్టి కి ని | సం త స | మా యె |
| క ల కం ఠు | లి రు గ డ ల | గా న ము లు | చే య |
| నె ల మి తో | సు ఖి యిం పు | మి క దే వ | రా య ॥ |
| 3. ప ర గు ణం | గ రు ని గ్గు | పొ లిం డ్ల | తో డ |
| స ర స మ గు | ర త్నా ల | స ర ము ల | ల్లా డ |
| గ రి మె ము | త్తె ము లు ముం | గు రు లు తూ | లా డ |
| సు ర కాం త | లూ చే రు | సు ఖి యిం పు | మీ ఱ ॥ |
| 4. జ ల జ షం | డ ము లె ల్ల | క ల వా సి | ఁ బా సె |
| న ల సం జ | మ ల్లి య ల | న ళి కు ల ము | మ్రో సె |
| క ల య ఖు లు | గు ల గు ము లు | క ల ర వ ము | చే సె |
| ఎ ల నా గ | ఁ గూ డి ర మి | యిం పు ప ర | మే శ ॥ |
| 5. ప ద్దు గ ల | మ రుఁ డు సు మ | బా ణ ము ల | నూ ఱ |
| నొ ద్ది క తో | రే రా య ఁ | డు ద యా ద్రి | ఁ జే ర |
| ము ద్దు గు | మ్మ ల కె ల్ల | మో హం బు | మీ ఱ |
| ప్రౌ ద్దా యె | సు ఖి యిం పు | భో గీం ద్ర | హా ర ॥ |

# 20. "బత్తితో దేవాదిదేవుని"

దరు : అష్టకము]
8.

పున్నాగవరాళి రాగము - ఆది తాళము

{ ని̣సరిగమపదని
{ నిదపమగరిసని̣

| ׀ 4 | ○ | ○ |
|---|---|---|
| , దా ప మా మ వ - ప మ గ రి - రి స స స | సా , స-గ గ రి స | సా , రి సా ; |
| . బ త్తి తో దే . వా . . ది దే . వు ని | పా . ద ప . ద్మ ము | లొ . త్తు మీ . |
| , మా మ - మా మ మ - మా, ప - ప మ గ రి | గ గ రి గ మా వ ద | పా , ద పా ; |
| . మె త్త మె త్త గ శ . ంక రు . ని . | నె . మ్మె న గం ధ ము | మె . త్తు మీ ॥ |

(మిగత అడుగులను ఇదే మాదిరి పాడుము)

| | | |
|---|---|---|
| . స త్తు గా బ ం గా రు సొ మ్ము లు | చ ం ద్ర ధ రు న కు | బె ట్టు మీ |
| అ త్తి పూ ల స ర ము ల ను | హ రు ని శి ర ము న | జు ట్టు మీ ॥ |
| చె లి మి తో బ ర మే శు చెం త ను | జే రి సే వ లు | చే యు మీ |
| సొ ల పు న ను హ రు శ్రా ం తి తీ ర గ | సు ర టి చే కొ ని | వి స రు మీ ॥ |
| వె ల యు సా హ వి భు ం డు చే సి న | వి ను తి ప ద ము లు | పా డు మీ |
| అ ల య క ను దే వా ది దే వు. ని | కా న ం ద ము గ ర తి | గూ డు మీ ॥ |

# 21. "కనకాద్రి చాపుడు"

దరు :
22.

## సైంధవి రాగము - చాపు తాళము

{ ధనిసరిగమప
{ పమగరిసనిధ

### పల్లవి

| | | | |
|---|---|---|---|
| సా , సా ; | స సా స ని ధా | ని సా రీ సా | రి గ మ మ గ రీ |
| హో . హో . | య న ర . య్యా | ఓ . సు ర | లా . ర మీ . రు |
| స రీ గా రీ | స సా నీ ధా | ని సా రి గ మా | మ గా రీ ; |
| హో . హో . | య న ర య్యా | ఓ . గ ణ ము | లా . ర . |
| | | గ రీ గ మ పా | మ గా రీ ; ॥ |
| | | హె . చ్చ రి క | తో . ను . ॥ |

### చరణములు

| | | | |
|---|---|---|---|
| 1. స సా పా సా | స సా స ని ధా | ని సా రీ సా | రి గ మ మ గ రీ |
| క న కా ద్రి | చా , పు . డు | గౌ . రీ స | మే , , తు , డు |
| స రీ గా రీ | స సా నీ ధా | ని సా రీ గ మ | మ గా రీ ; |
| ఎ న సి శ | య్యా ను సు ఖి | యి ం పు చు . | న్నా , డు , |
| స సా గా గా | గ గా గా గా | స గా స గ మ ప | మా గ మా మా |
| వె న క య్యి | నా . మా టు | వి న వ . య్య . | హె చ్చ రి క |
| గ రీ గా గా | గ గా గ మ పా | మా గ మ మ పా | మ గా రీ ; ॥ |
| ప వి వ టి | ము ను జా . ము | బా రి తి రు గ | వ . య్యా . ॥ |

(మిగత చరణములను ఇదే విధముగ పాడుము.)

| | | | |
|---|---|---|---|
| 2. ఖ ం దే ం దు | ధ రు డు ఏ | కా ం త మై | యు న్నా డు |
| రె ం డ వ | జా ము పా రు | రే యి | యె ల్ల |
| ద ం డా ల | భై ర వ య్యా | త న ర వా | కి లి ( గా చి |
| యు ం డు | ము . . | హె చ్చ రి | క ॥ |

| | | | |
|---|---|---|---|
| 3. మీ జీ న | వే డు క | మి ను సి గ | దే వ ర |
| కూ రి మి | స తి తో డ | గూ డి యు | న్నా . డు |
| సా రె కు | బ హు హె చ్చు | రి క మూ డు | జా ము |
| బా రి తి | రు గ వ మ్మ | భ ద్ర కా | ళ మ్మ \|\| |
| 4. పు ర హ రు | డి ప్పు డు | పొ ల తి గూ | డు కొ ని |
| వి రు ల చ | ప్ప ర ము న | వె ల యు చు | న్నా డు |
| స ర స త | నా ల వ | జా ము బా | రి నీ వు |
| అ ర సి తి | రు గ వ య్యా | అ య్యా నా | ర య్యా \|\| |

## 22. "మాపాలి దేవునికి"

దరు: మంగళం]
51.

పంతువరాళి రాగము - చాపు తాళము

{ సరిగమపదనిస
{ సనిదపమగరిస

| | | | |
|---|---|---|---|
| | పల్లవి | | |
| పా , పా ప మ | గ గ మ గ రి సా | పా , ప మ గ మ | పా , ; ; |
| మా . పా లి . | దే . . వు ని కి | మం . . . గ . | ళం . . . |
| స స ని స రి సా | స ని ద పా ప మ | గ మా ప ద ప మ | గ గ మ గ రి గ మ |
| మ ము . గ . న్న | త . . ల్లి కి . | మం . . . గ . | ళం . . . . . . |
| పా , పా ప మ | గ గ మ గ రి సా | పా , ప మ గ మ | పా , ; ; \|\| |
| మా . పా లి . | దే . . వు ని కి | మం . . . గ . | ళం . . . \|\| |

| | | | |
|---|---|---|---|

## చరణములు

| | | | |
|---|---|---|---|
| 1. పా , పా పా | ప పా ప ద ప మ | ప దా ని స ని ద | ని స ని ద ద ప మ |
| గం . గా ధ | రు . ని . కి . | క రు ణా . బ్ధి . | కి , . ది . వ్య , |
| గ మా ప ద ప మ | గ గ మ గ రి సా | పా , ప మ గ మ | పా , ; ; |
| మం . గ . ళ . | దే . . హు ని కి | మం . . , గ . | ళం . . . |
| దా , పా దా | ని సా రీ సా | ని సా రీ సా | స ని దా ; నీ సా |
| సం . గీ త | ర సి క కు | జ ల జా క్షి | కి . . . స ర్వ |
| ని సా స రి సా | స ని దా ; నీ సా | ని స ని ని ద ప మ | గ గ మ గ రి గ మ ॥ |
| మ ం గ ళ కు | దే . . . వి కి | మం . . . గ . | ళం . . . . . . ॥ |

(మిగత చరణములను ఇదే విధమున పాడుము)

| | | | |
|---|---|---|---|
| 2. ము ది త శ ం | క రు ని కి | మో హ న | కా రు ని కి |
| మ ద న న ం | హా రు ని కి | మ ం గ | ళం |
| స ద యా | పా ం గ కు | స్మ ర జీ వ న | దా యి ని కి |
| మ ద వ తి కి | గి రి జ కు | మ ం గ | ళం . . ॥ |
| 3. ర హి గ ల | త్యా గే శు న కు | రా జ మా | శి కి సా హ |
| మ హి పా ల | దే వు ని కి | మ ం గ | ళం . . |
| గు హ క రి | ము ఖు ల ను | క నా రి మి | తో (గ న్న |
| మ హి త గు | ణా ఢ్య కు | మ ం గ | ళం . . ॥ |

# Vishnu Pallaki Seva Prabandham

## విష్ణు పల్లకి సేవ ప్రబంధము

శ్రీరస్తు
శుభమస్తు

# విష్ణుపల్లకిసేవ ప్రబంధము

## ప్రార్థనాదికము

శివస్తుతి — 1 నాట రాగము - జంప తాళము

1. జయ[1]రమాపురవాస జయచంద్రికాహాస జయసుమేరుశరాస జయ[2]కృత్తివాస ॥జయజయ॥
2. జయమన్మథనిరాస జయగృహాత్తకైలాస జయసద్గుణవికాస జయచిద్విలాస ॥జయజయ॥
3. సరసకరుణాపాంగ సవ్యాంగనాసంగ హరశిరోభృతగంగ [3]అనుడుత్తురంగ ॥జయజయ॥
4. కరనిహితసారంగ కటకీకృతభుజంగ శరకాండ ధవళాంగ [4]శరనిధినిషంగ ॥జయజయ॥
5. కపటారిమహిటంక కల్హారతాటంక విపులబాహువిటంక విభుకటాటంక ॥జయజయ॥
6. చపలాలతాటంక శమనచుంచుజటాంక విపదుపలశితటంక వీథీవిటంకా ॥జయజయ॥

విష్ణుస్తుతి — 2 ఆరభి రాగము - చాపు తాళము.

పల్లవి. శరణు శరణు ॥

చరణములు. 1. శరణు శరణు శుభప్రదాయక - శరణు శ్రీసతినాయక
శరణుసకల శుభప్రదాయక - శరణు సాహావరదాయక ॥శరణు శరణు॥

2. వారినిధితనయామనోహర - స్వామి కరుణాసాగర
చారుతరగుణ నీరజోదర - [5]శార్ఙ్గకర దామోదర ॥శరణు శరణు॥

3. సరసముఖ దరహాససుందర - చక్రధర ధృతమందర
వరద కేశవ నతపురందర - వక్షతలనిహితేందిర ॥శరణు శరణు॥

శివస్తుతి — 3 పంతువరాళి రాగము - ఆది తాళము.

పల్లవి. మంగళం మమ్మేలుదేవునికి మంగళం - మముగన్నతండ్రికి మంగళం॥

చరణములు 1. [6]వానినెచ్చెలికిని [7]వలిగట్టునల్లునికి - మానెలదారికి మంగళం॥
2. బాగైనవానికి భావజహారునికి - మా [8]గట్టువిల్తునికి మంగళం॥
3. శహారాజపాలునికి సద్గుణశీలునికి - మహనీయమూర్తికి మంగళం॥

ద్వి॥
శ్రీలురంజిల్ల నూర్జితవిఘ్నవిపిన
జాల [9]కృశాను [10]విష్వక్సేనుగొలిచి
చలితానుభావు నిశ్చలితప్రభావు
నలసురేశ్వర దేవునాత్మ నూహించి
సోమసుందరకళా శుచిశంఖశార్ఙ్గ

---

[1] తిరువారూర్ పురనివాసీ (శ్రీ త్యాగరాజస్వామీ) [2] చర్మము వస్త్రముగఁగలవాఁడ [3] నందివాహన [4] త్రిపురాసుర సంహార సమయమున సముద్రమును అంబులపొదిగ ధరించినవాఁడ. [5] శార్ఙ్గము - విష్ణుదేవుని విల్లు [6] ఇందు అర్థము పొసగుటలేదు. వైశ్రవణు (కుబేరు) నెచ్చలికి అనుట సమంజసము. [7] హిమవంతుని అల్లుఁడు - పరమశివుఁడు [8] మేరుపర్వతమును విల్లుగ ధరించినవాఁడు. [9] అగ్ని [10] విష్ణుసేనాధిపతి

[1] కౌమోదకీ [2] నందకములఁ బ్రార్థించి
[3] పన్నగారికి వేయిఫణములతోడి
[4] పన్నగనేతకుఁ బ్రణుతిఁగావించి
[5] ద్వాదశహంసల వైఖరిఁ బరఁగు
[6] ద్వాదశహంసల దండిమైమ్రొక్కి
విరచిత కావ్యులై విలసిల్లు పూర్వ
సరసవిద్వత్కవీశ్వరులఁ గొండాడి
కాకవిమత్తేభ కర్ణమూలముల
చీఁకాకుపడ వచ శ్శృణులఁదూలించి
యుల్లంబురంజిల్ల [7] "సుదధిజశౌరి
పల్లకిసేవ ప్రబంధ" రత్నంబు
శారదచంద్రికా సముదగ్రకీర్తి
సారవర్తి కవిత్వ శారదామూర్తి
భోసలాన్వయ సుధాంభోధి [8] కౌస్తుభము
శ్రీశాహజీశ్వర క్షితిపాలమౌళి
కావించె హర్షించి కవులెల్లఁబొగడ
భూవలయమున నపూర్వమైతనర॥ 1.

వ॥ అనంతరంబా,

క॥ వీణాపాణిని, ఫాణిత
వాణిని, వనజాతగర్భవాణిని, [9] సుపద
శ్రేణికిన్ నిశ్రేణిని, సు
శ్రోణిని, వాణిని భజింతు, శుభములఁగాంతున్. 3.

వ॥ ఇవ్విధంబున నశేషభాషావిశేషమనీషాభూషాబుభూషను, భాషాయోషాలలామను భూషించి యనంతరంబ. 4.

[10] సీ॥ మధుకైటభప్రాణ - మరుదుగ్రకాలాహి
కాలాహివేణి జాగ్రత్కృపాణి।
కాసరక్రవ్యాద కాదంబకాళికా
కాళికారూప వి - క్రమకలాప।
రక్తబీజనిశాట - రాజీవచంద్రికా
చంద్రికాహాస యు - జ్జ్వలవిలాస।
చండముండతపా - చరశైలదంభోళి
దంభోళి కఠినహస్తప్రహార।

[1] విష్ణుగద [2] విష్ణుఖడ్గము. [3] గరుత్మంతుఁడు - విష్ణువాహనము. [4] ఆదిశేషుఁడు - విష్ణుతల్పము [5] పండ్రెండుమంది ఆదిత్యులు (సూర్యులు) [6] పండ్రెండు మంది సిద్ధపురుషులు (ఆళ్వారులు) [7] లక్ష్మీనారాయణుల పల్లకిసేవ [8] రత్నము - విష్ణువక్షస్థలమందలి మణి [9] ఉత్తమపదవులఁ బొందుటకు నిచ్చెన వంటిది - సరస్వతి. [10] ఇందు ముక్తపదగ్రస్తమను శబ్దాలంకారము కలదు.

గీ॥ హార నీహారహీర హారాగ కీర్తి
గహన యోగీశ్వరధ్యాన గమ్యమూర్తి
పార్శ్వ పరిచారికా భవద్భర్గ దుర్గ
[1]భూమిభృజ్జాత శాహేంద్రుఁ బ్రోచుఁగాత ॥ 5.

వ॥ ఇవ్విధంబున, నెమ్మనంబున ముమ్మరించిన భక్తి నమ్మహిషాసురమర్దనికిఁ గేలుమోడ్చి యనంతరంబ. 6.

ఉ॥ శ్రీమహిళాలలామ నునుఁజెక్కిట చారుమరిచి వీచికల్
చామనిబాహువుల్ పొరసి సంభృతపుల్లసరోజకేసర
స్తోమకళిందజోర్మికల దూకొన నొప్పెడు కట్టినెచ్చెలిన్
బాములఁజెందువారికయి బాములఁజెందెడివానిఁ గొల్చెదన్. 7.

వ॥ ఇత్తెరంగున సకలదేవతాప్రార్థనంబుఁ గావించి యనంతరంబ. 8.

చం॥ ఝుషభషలైన కొన్నియపశబ్దములం గృతిఁజెప్పి కావ్య పౌ
రుషముల కొల్లగట్టుకొని రూఢికినెక్కఁదలంచి శేముషీ
ధిషణులమంచు వాదులకుఁదీయను కాకవులాడు వాక్యముల్
విషకబళంబుగాఁ దలఁచివీనులఁబెట్టరు సత్కవీశ్వరుల్. 9.

వ॥ ఇత్తెఱంగున పలుగాకులైన కాకవినికరంబుల పక్షంబుల నుగ్గాడి కవనవనకవులైన సుకవులకుజోహారుఁజేసి చతురుదధి వసనవలయిత రసాతలరాజమాన రాజన్యమస్తకన్యస్త మణిమకుటకుట్టిమసార మరీచిమంజరీపుంజ మైళిందమాలికా మనోహరపాదారవిందుండును, సుందరీబృంద మకరందసాయకుండును, మకరమకరంద ఝుషముఖప్రముఖ బిరుదాంకుండును, భోసల కులజలనిధి శశాంకుండును, [2]పరాశరప్రభవ, కణాశన, ఫణీశసుత పతంజలి గవీగుంభన ఝరీజృంభదుట్టంకన సముద్ధృతరాద్ధాంతకలనాద్వితీయుండును,. మహారాజవిలాస నివాస నిబరీస నికువేల వందనమాలికా రచనాచణ కటాక్ష లక్ష్మీవశంవదుండును, కలితసంగీత తాన శ్రుతి స్వరస్థాన రాగాంగ గానక్రియా స్థాయి గమక ప్రబంధ ధాతుగాయన గుణతతానద్ధ, ఘన సుషిర గాత్రభేదక్రియా గ్రహ జాతి మార్గతాళ దేశితాళ తత్త్వజ్ఞుండును, సర్వగుణభరిత సకలభాషా [3]చతుర్విధ సాహిత్యనిర్వాహకుండును, దీపాంబికాగర్భశుక్తి ముక్తాఫలంబగు శ్రీశాహవసుంధరాపురందరుండు రచించిన పల్లకిసేవప్రబంధమునఁ దొలుత విఘ్నేశ్వరప్రార్థనసేయగా విఘ్నేశ్వరుండు వచ్చే మార్గము. 10.

దరువు 4. రాగము తాళము.

1. మోదమున కుండలమొరలుచు నమరగ
నిదెవెడలెను విఘ్నేశ్వరుఁడిపుడు ॥
2. కర్ణతాళములు కదలగ నల్లన
స్వర్ణవిభుఁడు గణపతి తగవచ్చెన్ ॥

---

[1] పార్వతి [2] వేదాంత, వైశేషిక, వ్యాకరణాదిశాస్త్రవిజ్ఞాత అనియు సంగీతసాహితీ తత్త్వ విశారదుఁడనియు నిందు తెలుపఁబడినది. [3] ఆశు, చిత్ర, బంధ, శ్లేషకవితా రచన చేయఁగలవాఁడు.

3. మూషికవాహన మూనుచును శుభ
వేషుఁడు వెడలెను విఘ్నేశ్వరుఁడు ॥

4. ఘనలంబోదరమున ఘణులాడఁగ
ఘనతతోవచ్చెను గజముఖుఁడిపుడు ॥

5. మోదముతో గణముఖ్యులు గొలువఁగ
మోదకహస్తుఁడు ముదమున వెడలెన్ ॥

కథా ప్రారంభము

వ॥ ఇత్తెఱంగున దంతివదనుండు వచ్చిన యాతదనంతరంబున కథాసంవిధానం బెవిధాన మంటే [1] కలశవారాశినందన తన ప్రాణపదమైన జగత్త్రాణపారీణుండగు నారాయణుండు రాలేదని [2] మీనకేతన సూనశర దోదూయమాన మానసాంబుజయై, తన ప్రాణేశ్వరుని తోడి తెమ్మని ప్రాణసఖులనంపగా ప్రాణసఖులు వచ్చేమార్గము. 11.

దరువు 5. ఆహరి రాగము - ఆది తాళము.

కనకభూషణముతెల్ల తనరగ మానినీమణులు
వెడలిరిచెలులు హరిసమ్ముఖమునకు ॥
మనసిజశరములని జనములు కొనియాడగ
వెడలిరి చెలులు హొయలుమీర ॥ కనక॥

వ॥ ఈరీతివచ్చిన రమాసఖులు రమానాయకునిఁజూచి తమలోతాము పలికేమార్గము. 12.

గీ॥ వల్లభునితోడి తెమ్మని [3] తల్లి తల్లి
పంపవచ్చితి మిచటికి భాగ్యవశత
పేదపెన్నిధి గన్నట్లు ప్రియుని [4] తమ్మి
కంటి [5] వలమురిదాల్పును గంటిమబ్బ!! 13.

వ॥ అని పలికి చెలులు జలజోదరుని వర్ణించేమార్గము. 14.

దరువు 6 పంతువరాళి రాగము - ఆది తాళము

వల్లవి. కొలువైయున్నాఁడె దేవదేవుఁడు - కొలువైయున్నాఁడె॥

చరణములు. 1. కొలువైయున్నాడె - సురలు కొలువనారదాదులు
పలుమారు నుతియింపఁ బలుమరులనుగూడి ॥

2. దారిమీరి [6] తరిగట్టుదారి సద్గుణకీర్తివి
హారి పద్మాలయమనోహారి మా ముద్దులశౌరి॥

3. మామమామ చిన్నిచందమామ మరచివల్లవ
శ్యామ జనకమిత శ్యామసుందరమూర్తి॥

4. దేవదేవుండు శ్రీనివాసదేవుండు భోసలశ్రీశాహ
భూవాసవ సమ్మాన భూవాస త్యాగమురారి॥

వ॥ ఇత్తెఱంగున రమాసఖులువచ్చి నారాయణుని నుతింపుచుండు సమయంబున నిజ నివాసంబున గజరాజవరదుండు, భాసురకాంచన రత్నసభామంటపమున సింహాసనాసీనుఁడై

[1] లక్ష్మి [2] మన్మథునిచే బాధింపఁబడినదై [3] లక్ష్మీదేవి [4] కమలనేత్రుఁడు [5] శంఖమును ధరించువాఁడు, విష్ణువు [6] మంథపర్వతమును ధరించినవాఁడు - విష్ణువు.

పేరోలగంబుండ [1] సుదర్శనకర దర్శనార్థము గీర్వాణులు, గరుడాంజనేయాది భక్తులు నారదాదిమునులు వచ్చేమార్గము. 15.

దరువు 7. రాగము - చాపు తాళము

[2] కలహాశనాదిమునులు - గరుడాంజనేయాదులు
నలనజాదినురలు - నగధరుని కొల్వవచ్చిరి॥

వ॥ ఇత్తెఱంగున సర్వ[3]గీర్వాణులువచ్చి [4] జలజనాభుని నుతియించే మార్గము.

ద్విపద
జయ దైత్యసంహార - జయశుభోదార
జయ జగదాధార - జయకీర్తిహార
శ్రీవనితానాథ - శ్రితపారిజాత
కావవేసర్వేశ - కావవేమమ్మ॥ 17.

వ॥ ఇత్తెఱంగున [5] ఆఖండలాదులఁగూడి పుండరీకపత్రాయతనేత్రుండు నిండుకొలు వుండు సమయంబున దేవతాకాంతలు దేవతా సార్వభౌము దర్శనార్థముగా వచ్చేమార్గము. 18.

దరువు 8. ఆహరి రాగము - ఆది తాళము.

1. కులుకు గుబ్బల పయ్యెదజిలుగు
కొంగులు జారవెడలిరి చెలులు॥
2. ఒయ్యారమున తళుకుఁజెక్కుల
కమ్మల బెళుకుకాంతులు గ్రమ్మగా॥
3. చిలుకపలుకులు పలుకుచు
మొలకనగవు లలరగ, వెడలిరి॥
4. [6]వలరాజు నస్త్రములన కలకంఠు లంచనడల
వెడలిరి చెలులు - హరిసమ్ముఖమునకు॥

వ॥ ఈ విధముగా, దేవతాభామినులువచ్చి దైత్యాంతకు నెదుట నటనముచేయు సమయంబున తొలుతవచ్చిన రమాసఖులు, విష్వక్సేనుండు స్వామితో దేవతలను వేర్వేరఁ దెలుపగాఁజూచి చెలులు తమలోతాము పలికేమార్గము. 19.

ద్విపద
జలజాయతాక్షి! విష్వక్సేనుఁడిపుడు
వలగొని మ్రొక్కి దేవతలవేర్వేర
తొడరి యీ [7] చుట్టుకైదువుజోదుతోడ
కడువడిఁదెల్పు వైఖరిచూడవమ్మ!! 20.

వ॥ అనిపలికి చెలులు మఱియు నేమనుచున్నారు. 21

విష్వక్సేనుని కైవారము.[8]

పుండరీకహితప్రభామండల - నవరత్నకుండల
మండితగండయుగళా - బ్రహ్మావందనమిడీని పరాకుస్వామి ॥ 22

---

[1] చక్రాయుధమును ధరించిన విష్ణుహస్తము, విష్ణువు. [2] తగవులమారి - నారదుఁడు. [3] దేవతలు
[4] విష్ణువు [5] దేవేంద్రుడు [6] మన్మథబాణములన [7] చక్రాయుధమునుదాల్చినవాఁడు-విష్ణువు
[8] వందిస్తోత్రము

దరువు 9. పంతువరాళి రాగము - ఆది తాళము.

పల్లవి. నిక్కముగ జగమేలు [1] తమ్మిచూలి
మ్రొక్కినిచూడవయ్యా మానల్లనయ్య మ్రొక్కినిచూడవయ్య ॥
విష్వక్సేనుని కైవారము.

చరణములు 1. చండదైతేయ ఖండనాఖండలుండు వందనమిడీని పరాకు
డాసి నూరుజన్నముల్ చేసి విలసిల్లు [2] సోమాసి జోహారు చేసీని ॥
2. పురందరాది [3] బృందారక బృందవందిత పాదారవిందా
నారదుండు వీణమీటీని పరాకు ॥
3. సాటెందులేక [4] చివ్వకూటిదాసరి వీణ
మీటీని వినవయ్యపరాకు వీణమీటీని వినవయ్య పరాకు ॥
4. కందర్పకోటిలావణ్య - కందర్పజనకా
[5] ఆళ్వారులు [6] తిరువాయిమొళిని విన్నవింపుచున్నారు పరాకు ॥
5. వీరవైష్ణవు [7] లాళ్వారును [6] తిరువామణి తిరుగ చదివేరయ్య
వినవయ్యా స్వామి తిరుగచదివేరయ్య, పరాకు ॥
6. శ్రీశాహమహారాజపాలశీలా దేవతాభామినులు
నటింపుచున్నారు, పరాకు ॥
7. పాడితప్పక వేల్పు చేడియలెల్ల జత
గూడి నటించేరయ్యా కనుగొనవయ్యా, కూడి నటియించేరయ్యా పరాకు ॥
8. దేవదేవోత్తమ దేవతాసార్వభౌమా !
అఖిలాండకోటిబ్రహ్మాండనాయకా ! పరాకు ॥
9. భోగీశశయనా ! త్యాగేశమిత్ర !
వాగీశ ! బ్రోవవయ్యా ! హెచ్చరికయ్యా, వాగీశబ్రోవవయ్యా, పరాకు !! 23

వ॥ అని విష్వక్సేనుండు పొగడు నవసరంబున [8] క్షీరసాగరతనయ ప్రాణసఖులు తమలో తాము వలికేమార్గము. 24

కం॥ చింతింపనేల సఖి మన
కంతటికాధారమగుచు హరియొకడుండన్
చెంతల సురలునుతింపగ
[9] కంతుగురునిరాజసంబుఁ గనుగొనవమ్మా ॥ 25

దరువు 10. రాగము - చాపు తాళము.

పల్లవి చూడవేకొమ్మా [10] వెన్నుఁడెంత ప్రోడఁడే ఓసమ్మా !

అనుపల్లవి. నీడలు బారెడు నెమ్మోముగని జత
గూడి దేవతలు కొండాడుచున్నారు.

---

[1] బ్రహ్మ [2] సోమయాజి (ఇంద్రుఁడు) [3] దేవతలు [4] కలహాశనుఁడు (తగవులమారి) [5] తమిళదేశ సుప్రసిద్ధ విష్ణుభక్తులు. వీరు 12 మంది: పొయిగయ్‌ఆళ్వార్, బూదత్తాళ్వార్, పేయాళ్వార్, తిరుమళిశై ఆళ్వార్, తిరుమంగై ఆళ్వార్, కులశేఖర ఆళ్వార్, పెరియాళ్వార్, తొండర్ అడిప్పొడి ఆళ్వార్, నమ్మాళ్వార్, మధురకవి ఆళ్వార్, ఆండాళ్, తిరుప్పాణాళ్వార్, [6] వీరిలో నమ్మాళ్ వార్ రచించిన విష్ణుభక్తి ప్రధానప్రబంధము [7] నమ్మాళ్ వార్ [8] లక్ష్మిదేవి చెలికత్తెలు. [9] పాఠాంతరము - కాంతుని గురురాజసంబు. [10] విష్ణువు

చరణములు 1. కూరిమి మీఱ మీఁద కోరికలూర
[1] పాఱుతపసి యింటిపంచ కోడి అల
[2] నోరుమూసికొని చేరిమాటాడీ ని॥
2. మదిని బంతులను వెన్నదొంగ పదయుగములను
బ్రదుకుపద్దుల లెక్కనుదురాకు కవిలేల
పొదివిబ్రాయుసేన బ్రోవనుతించీని ॥
3. ఇచ్చటనెంత త్యాగశౌరి మెచ్చుచు చెంత
ఇచ్చకుమచ్చికహెచ్చగ నవ్వుచు
[3] పచ్చవిల్తుతోన ముచ్చటలాడీని॥

కం॥ ఈరీతి భక్తితో దివి
వారలు కార్యములుదెల్ప వారలమీఁదన్
మీరిన వారిజనాభుని
కారుణ్యముఁ జూడవమ్మ కనకపుబొమ్మా॥ 26

వ॥ అని పలికి చెలులు మఱియు పలికేమార్గము. 27

దరువు 11 ... రాగము - ఝంపె తాళము.
("పాయఁజాలనెంతైన" [4] అనుపాటవలె)

పల్లవి. ఎంతదయగలవాఁడె మన శౌరి పుడమి
నింతదయవాని నే నెటు గాన మీరి ॥

చరణములు. 1. చెలఁగిసేవించు జేజేలసందడిఁజూచి
తొలఁగిచే వీణఁబూని జడలనలరారు
పయ్యెదల నసియాడు నరనిక్కి నిలుచు[5]బ
వరముకూడి వారిజేరఁబిలిచి [6] యక్కటి
కంబునీని వెలయు కులుకుచూపులఁబ్రోచువారి ॥ఎంతదయ॥
2. [7] మలలచట్టుపల్లెల నలియగొట్టినవాఁడు
[8] కులిశంబు చంకఁబెట్టి యొదిగి
[9] వలచెయితమ్మి తన పలుదెరలపైఁజేర్చి
పలుకు సమయముఁజూచితే, అట్టి
అల్ల [7] బలవైరి మనవిచెవిఁబెట్టి
కార్యములు చిత్తగించుఁ గాఁబట్టి ॥ఎంతదయ॥
3. గరుడగంధర్వ కిన్నరయక్షముఖులెల్ల
మురువుగా వీణచేఁబట్టి రాగసరణి వాయించ న
త్తరి తాము నుతియింప వెఱచు తపసులకనుగీటి
వారి సరసనుతులను మనమునూటిసామి
పరగు త్యాగేశువలె బోటి ॥ ఎంతదయ॥

---

[1] ఇంద్రుఁడు [2] అతివినయముతో [3] మన్మథుఁడు [4] ఇది శాహామహారాజు కాలమునాటి ఒక వర్ణమెట్టు (Tune). ఈ ప్రబంధమున నిట్టివందందు ఈయఁబడినవి. [5] సమ్మర్దము [6] దయ [7] దేవేంద్రుండు [8] వజ్రాయుధము [9] కుడిచేయి.

చం॥ మనుదయకొల్వుచెల్వువగ మానిగమాంత విహారికేతగుఁ
మనకిది సన్నుతింపఁదరమా దరమానవిదారికంటి జ
వ్వని యితరంబుఁజూడదగవా మగవారల మర్లుగొల్పు నీ
దనుజవిరోధిఁజూడవలదా జలదాధిక సుందరద్యుతిఁ॥ 28

వ॥ అని పలుకు మంజుభాషిణిని ఁజూచి ప్రియంవద పలికే మార్గము. 29

దరువు 12 ... రాగము - అటతాళము

("అమ్మనాఁ" అనుపాటవలె)

పల్లవి. కనుఁగొనవె ముద్దుగుమ్మ, కనుఁగొనవె
కనులపండువుగాఁగ కనకాంబరుని చెలువు॥

చరణములు 1. అలరు సత్కులజాతముల తేజములపెంచి
జలజాతముల నిలువలణఁచి
చెలువారు కువలయముల కామోదముఁగూర్చి
కలువల చెలివలెకనఁబడు హరిమోము॥ కనుగొనవె॥

2. సరసహంసల మానసమునఁగూరిచివేడ్కఁ
బరగుచు సురుచి రాంబరమెనసి
నెరియమించులఁగూడి నిలువునీరును చిందు
గరిమ మేఘమువలెఁ గనఁబడు హరిమేను॥ కనుగొనవె॥

3. నారదాదులచేత నతిఁగాంచి గోకుల
ధార సరసులకు నిధానమగుచు
శ్రీరమ్యమన కవివరవర్ణితమై
సారసముఁబోలు త్యాగశౌరి చరణములు॥ కనుఁగొనవే॥

వ॥ అని పలుకు ప్రియంవదనుఁ జూచి మంజుభాషిణి పలికేమార్గము. 30

క॥ రంగారు పెండ్లిసందడి
మంగళసూత్రంబుఁగట్ట మఱచినమాడ్కిఁ
అంగనచెప్పినపని, హరి
శృంగారముఁజూచి మఱవఁజెల్లునె చెలియా॥ 31

దరువు 13 ... రాగము - అట తాళము

("సామాన్యముగాదె వానిపో" - అనుపాటవలె)

1. ఇందుకేమి సేతామమ్మ ఉపాయమేమి
ఇందుముఖినిఁ జూడవమ్మ బహుపరాకె।
నందనందునుఁ డున్నాఁడమ్మా ఓ ముద్దులగుమ్మా॥ ఇందుకేమి॥

2. చందమామ పైదోడ్తుకూర్మిచెలుల
నందరి నిరసించి వేడుకొని మనల

మందరోద్ధరుని తోడుకొని రమ్మని
పొందుగానంపెగదే నేఁడు ఇటు వచ్చిచూడ
కందర్పుని గన్నవాఁడు కొలువై యున్నాఁడు

3. వంత లింక మానుమని డెందములోన
చింతసేయ వలదని కాంతునిఁ దెచ్చే
దెంతమాత్రమని పొమ్మని లచ్చిచెలిని
కొంత ఊరడించి పూని మన మిందు రాగా
వింతలాగాయె వెన్ను నివ్వేళ మానినీ చూడ॥

4. తోడిచెలులతోఁ దిట్టునో మనమీఁదను
చేడె యలుక చుట్టునొ వేరెవరే పూఁ
బోఁడులను చేఁబట్టునో వానిఁదెమ్మని
యెడలేని నిందఁగట్టునో మనవి త్యాగమిత్రుఁడు
చూడఁగా వీనులఁబెట్టునో వీడనెట్టునో॥

వ॥ అని పలుకు మంజుభాషిణినిఁ జూచి ప్రియంవద పలికే మార్గము. 32

ఉ॥ అక్కరో [1] తల్లితల్లి విరహంబునఁ గ్రాగుటఁ జూడలేక తోఁ
గ్రక్కున సామినిన్ బిలువఁగాఁ జనుదెంచితి మీద గొల్వులో
నెక్కడ సూదిమోప నెడమియ్యరు వేలుపు లేమిసేత మే
దిక్కున నిల్చి తెల్పుదము తెల్పఁగ నేరిఁకఁ దెల్య దేమిటన్॥ 33

వ॥ అని పలుకు ప్రియంవదనుఁ జూచి మంజుభాషిణి పలికే మార్గము. 34

ద్వి॥ (కాంభోజి రాగమున చదివేది.)
అలివేణి నీవిపు డాడినమాట
నిలవర మెందుకు నేనొక వెరవుఁ
దెలిపెద నీవని తెలివిడిఁ జేసి
కలహాభోజన శేష గరుడుల వేడి
వెన్నునితో మన విన్నపం బిపుడు
విన్నవింపు మటంచు వేడుద మబల 35

వ॥ హా! వినవే చెలియా! నీవు చెప్పిన యట్ల నే తొలుత నారదుని ప్రార్థిస్తున్నానే. మహాభాగ్యమాయెనే. 36

క॥ నారదయాభృతపారద
నారద, శారదశరీర నారద వినుమా
శ్రీ రమణీమణి మనవిని
శ్రీ రమణీరమణుతోనఁ జెన్నుగఁ జెపుమా॥ 37

(ఈ కందపద్యమే దరువుగా పాడేది-"రామహరే భృగురామహరే॥" వలె)

---

[1] లక్ష్మి.

వ॥ ఈరీతి నారదుని ప్రియంవద తమ మనవి వెన్నునితోఁ దెల్పుమని వేడఁగా నారదుఁడు తమ మనవిని చిత్తగించి వెన్నునితో విన్నవింపలేదని మంజుభాషిణి రోషించి దూషించి పలికే మార్గము. 38

దరువు 14 ముఖారి రాగము

పల్లవి.
వేడనేలే, వేడనేలే, వీడు కోడెకాడె లతు
మాడ లిచ్చినగాని [1] మతకరితపసిని

చరణములు.
1. తల్లితండ్రులకు నన్నదమ్ములకైనఁ గాని
పలుకులనే పక్షముఁ బాపెడు చెనటిని

2. జడలుకాషాయములు శాస్త్రానికిఁ బూనెగాని
యొడలెల్ల కపటమై యుండెడి దబ్బరకాని

3. ఏమారియున్న మదమేనుఁగును చెనకినట్లు
ఏమని యీతని చెవి నా మనవిఁ దెలుపుదునని॥

వ॥ అని పలికి మంజుభాషిణి మఱియు పలికే మార్గము. 39

క॥
ఎన్నఁగ కడురెంటను కాఁ
డిన్నారదుఁ డింతిమనవి యెఱిఁగింపవె యా
[2] పన్నగపతి వెన్నునితో
[3] పన్నగవిరాజమాన ఫణిసాహస్రా॥ 40

వ॥ ఇత్తెఱంగున పన్నగేంద్రుని తమ మనవి వెన్నునితో విన్నవింపుమని వేడఁగాఁ బన్నగ రాజు తమ మనవి చిత్తగించ లేదని ప్రియంవద భుజంగపుంగవుని రోషించి దూషించి పలికే మార్గము. 41

దరువు 15 ("ఇల్లాలని యింతసేతురా॥" అను పాటవలె)

పల్లవి.
ఏమని విన్నవించేవే [4] పాఁపఱేనితో ఏమని విన్నవించేవే
పాముతో చెలిమి చేసే పామరులు గలరఁటే॥

చరణములు.
1. నీలవర్ణుని కితఁడు మేలైన శయ్య యటంచుఁ
బాల యెంచకే నీబుద్ధి బంగారుగాను
గాలి యాచమించుకొని కాలు చేయి లేక
రెండు నాలుకలుగల విషపాలచిత్తులకు మనవి॥

2. పుడమిభార మెల్ల వేయిపడగలఁ బూనినాఁడని
పడుచుఁదనమున వీని బతిమాలనేమే॥
విడిబడి రంధ్రములను వెతకుచు కుటిలముగ
నడచుచు పాతాళమునఁ బడి బుసకొట్టువానితో॥

---

[1] మాయావి [2], [3] ఈ రెండుపాదముల కర్థము పొసంగుటలేదు. 4 వ పాదమున గణభంగము
[4] ఆదిశేషుఁడు.

3\. వానిని చెలి త్యాగేశు వలచేతికంకణమని
వీనితోఁ బలికినపుడె వీఁడి గావె
కాని విసము కుత్తుకలోన నుంచుకొని *తోడు
తోన పగఁబట్టునట్టి [1]పీనులకనులవానితో॥

వ॥ అని పలుకు ప్రియంవద మఱిన్ని పలికే మార్గము. 42

కం॥ గరళధరుండగు [2]కాకో
దరకులనాయకుని కెందు దయగల్గునశే
హరివాహనమై మెలఁగెడు
గరుడుని ప్రార్థింపవమ్మ కంజదళాక్షీ. 43

వ॥ అని పలుకు ప్రియంవద పలుకు కర్ణాతిథింజేసి మంజుభాషిణి హరివాహనమైన పతంగకులాధిపునిఁ జూచి పలికే మార్గము. 44

దరువు 16 ('తప్పించుకొంటే ఏమాయెనే' వలె)

పల్లవి. మా మనవిఁ దెలుపవయ్య - వెన్నునితో మామనవిఁ దెలుపవయ్యా॥

అనుపల్లవి. మా మనవిఁ దెలుపవయ్య మహనీయ దీనవిధేయ
సామి, [3]వైనతేయ సకలబృందారకజయ॥ మా మనవి॥

చరణములు. చేకొని కద్రువసేవ యెడబాయక సేయు వినతనుఁబ్రోవఁ దొల్లి
పాకశాసను గెల్వవ - బలిమిని సుధనుదేవ,
లోకహితుఁడవు గావ - శ్రీకర మహానుభావ॥ మా మనవి॥

2\. అరుణసుందరశరీర - రామలక్ష్మణనాగపాశబంధనహారి, విను,
పరమకారుణ్యసాగర భక్తనికరమందార॥
సరససద్గుణవిహార స్వామికార్యధురంధర॥ మా మనవి॥

వ॥ అని పలుకు మంజుభాషిణినిఁ జూచి ప్రియంవద పలికే మార్గము. 45

చ॥ నడవడి కొంచె మీఘనుని నమ్మినవారికి సేయుటెల్ల గా
రుడములు [4]భోగవంతుల చురుక్కనిపించు విపత్తుపాతి యీ
యొడయునిఁ జేరవద్దు లవణోదధి దాటిన రామదూతతో
వెడవెడఁదెల్పఁ వేడుకొనవే చనవే ఘనవేణి వేడుకన్॥ 46

వ॥ అని పలికి ప్రియంవద హనుమంతునిఁ జూచి పలికే మార్గము. 47

దరువు 17 ('ఏమో ఓ మోహనాంగీ' వలె)

పల్లవి. ఆంజనేయ మామాట హరితోనఁ దెలుపవయ్యా॥

అనుపల్లవి. అంజలిఁ జేసెదమయ్య అమరవిధేయ ॥ప॥

చరణములు. పుట్టినప్పుడే ఫలకాంతును కెందమ్మి చుట్టముఁ గబళించవా - [5]రవి
పట్టిని దశరథరాజకుమారుని ప్రాణసఖునిఁ జేయవా-దాన,

* వెంటనే; తోడఁబుట్టు [1], [2] పాము [3] గరుత్మంతుఁడు [4] పాములు; ఐశ్వర్యవంతులు; [5] సుగ్రీవుఁడు

మట్టుమీఱి ముజ్జగములు కొండాడ మహితకీర్తిఁ బొందవా-యిప్పు
డిట్టి శౌర్యశాలివైన నీవు మా కింత మాత్రము సేయవా ॥

2. గ్రక్కున బాహుబలంబున లంకిణి గర్వము బొలియింపవే, సామి
దక్కక పదిశిరములవాని నిజరాజధానిని దహియింపవే, మేటి
రక్కసులనుఁగొట్టి జనకజ సేమము రామునితోఁ దెలుపవే కాగా
నక్కజముగను మాకార్యము ఘటియింప దిక్కు నీవుగావె ॥

3. ఉడుగని రవముల దిక్కులఁ గ్రమ్ముచు నుప్పొంగుచున్నవాని ఘోర
బడబాగ్ని శిఖలను నుడుకుచునుండే జగములు గలుగువాని-లోన
చెడుగు గట్టులఁబోలు జలచరకులముల భీకరుడైనవాని-నట్టి
[1]కడలిఱేని కాల్వవలె దాఁటవ, త్యాగ, కపికుల వజ్రపాణి ॥ 3 ॥

వ॥ అని వలుకు ప్రియంవదను జూచి మంజుభాషిణి పలికే మార్గము. 48

తోదక వృత్తము :—

వీరలవేడక యీశ్వరహారిన్
వారిజనుతు భవ సంద్యు మురారిన్
శ్రీరమణీమణి చెప్పిన దారిన్
చేరి నుతింతుమె శీఘ్రమె శౌరిన్॥ 49

(ఈ వృత్తమే దరువుగాను పాడేది)

వ॥ ఇత్తెరఁగున మంజుభాషిణి ప్రియంవద లిద్దఱును వెన్నునివద్దఁ జేరి అంజలి ఘటియించి కంజాక్షునిఁ జూచి పలికే మార్గము. 50

వృషగతి॥ శ్రీరమాధవ. మాధవా, సరసీరుహోత్త సుధాంశులోచన
దారుణద్విపభీతి మోచన-దానవేశ్వర సార్థియాచన ॥ 1 ॥
అవధరింపుము సారసాలయ, ఆత్మలోపల నిన్నుఁ దలఁచును
చిగురుటాకుల సెజ్జమీదికి చేరరమ్మని నిన్నుదలఁచును ॥ 2 ॥
చిలుకపలుకుల కులికి యమ్మరో చెల్లయని యల విధిని దూరును
కలయ వెన్నెలచిచ్చుకాకల గాసిఁబడి నన పొదలదూఁరును ॥ 3 ॥
తెలిసి మన్మథహాళికుండు కడిఁది విడిచి యీలువేరి కలవును
వలపుపైరులు పెనుప కన్నులవారి వారిచి కలయకలువును ॥ 4 ॥
బలిమి చానలుదెచ్చి యిచ్చిన పారవైచును పూలచేరును
నొలయ చల్లనిగాలిరాకల కుసురుమని చెలిమీదఁ జేరును ॥ 5 ॥
కదిసి కురగట వికసనోన్ముఖ [2]కైతకమ్మును [3]సూచి మొనయను
మదినిఁ గైకొన వెరచి కోరును - మలయుచూతము చూచి మొనయును ॥ 6 ॥
కలిత కళిక కదంబలత వలె - కరము నీరికలెత్తు పులకల
కలిసి చిక్కినమేనుతోడను కడుచలించును గాలిపులకల ॥ 7 ॥
మొనసి తుమ్మెదచాలు జుమ్మని మ్రోయునప్పుడు దైవమాయను
దనుజసంహార కడలికూతురు తగులుకొనెఁగద నీదుమాయను. ॥ 8 ॥ 51

(దీనినే దరువుగా పాడేది)

---

[1] మహాసముద్రము [2] మొగలిపూవు [3] సూదిమొన - బాధాకరమైన విషయము.

వ॥ ఇత్తెఱంగున చెలుల పలుకులు విని లచ్చిపై హెచ్చిన మోహంబున నుండు పచ్చవిల్తు జనకు భావంబుఁదెలిసి బోయలు పల్లకిఁదెచ్చేమార్గము. 52

పల్లకిరాక

వ॥ ఇత్తెఱంగున పల్లకిరాగా మంజుభాషిణినిఁ జూచి ప్రియంవద పలికేమార్గము 53

॥ మయూరగతి ॥

[1] మారమణివల్లవకుమార మణిమోదు
బూర కరుణింపను మయూరగతి రోఁఝె
తెరమది నిన్ననిటు దీర్ఘమగు దండెన్
భారమయి రాజిలెడు పల్లకియు వచ్చెన్॥ 54

ప్రియంవద॥ వ॥ హో వినవే చెలులమిన్న, ఈ పల్లకి యెంతో సొగసుగా నున్నదే - అదెట్లే నంటే, చెప్పేను వినవే॥ 55

మంజుభాషిణి అయితే చెప్పవమ్మా 56

దరువు 18 కేదారగౌళ రాగము - ఆది తాళము

[2] "ధీరసమీరే యమునాతీరే వసతివనే వనమాలీ" వలె

పల్లవి. సొగసుపల్లకి చూడవేకలికి, తెగువను బోయలు దెచ్చిరి హరికి॥

చరణములు. 1. సరసీరుహాముల చట్టముతెల్లను మెరయుచున్నవీవేళ
మురువగు మొల్లల కత్తెరకోలలు ముద్దుగలిగెడిని చాల॥

2. కనకకుసుమంబుల గుబ్బలు కిరుసులు కనఁబడె రుచులను జేరి
మొనసిమల్లెల సరములకుచ్చులు దనరెను చెలువముమీఱి॥

3. చెన్నగు [3] బొగడలుజేర్చిన దండె విచిత్రముఁ జెందెను చూచి
పొన్నలు పున్నాగములు పరిమళములు పొలుపారెను దిశలన్ని॥

4. బొండు మల్లియల దూదులు మెత్తలు గండుమీఱె నిండారి
మెండుగ నీయందము చందముఁగని మెచ్చను త్యాగమురారి॥

వ॥ ఇత్తెఱంగున బోయలు పల్లకిఁదెచ్చిన కనుంగొని తాము వచ్చిన కార్యము సఫలమాయె నని తామసించక, శీఘ్రముగా రావలెనని, చెలులు విష్ణువుతో పలికే మార్గము. 57

19 దరువు

పల్లవి అక్కటికసేయవయ్యా, ఆపె నాదుకోవయ్యా దిక్కునీవె మా నల్లనయ్యా॥

అనుపల్లవి. మ్రొక్కెదము రావయ్యా మోదము ఘటియింపుమయ్యా మిక్కిలి ప్రొద్దాయెనయ్యా॥

చ.లు. 1. నిన్నెడఁబాసినపుడె నీరజాక్షి యెన్నరాని, యెన్నికలెన్నుచున్నది, తోఁబుట్టిన యన్నను చిచ్చనుచున్నది కూర్మిపట్టిచే పన్నము లందుచున్నది॥

2. కన్నియ దేవరతోన గడియ యుగమాయె నని విన్నపము సేయుమన్నది తనయింటిని కన్నుల చూడకయున్నది ఇట్టివిరహము తెలియదు చిన్నది॥

---

[1] ఇందు అర్థము పొసఁగుటలేదు [2] ఇది జయదేవుని గీతగోవిందములో 11 - వ అష్టపది. [3] గుబ్బలు

3. కన్నులాన పాలవెల్లి కడుపునఁబుట్టినందున నిన్నే నమ్మియున్నదిగదా తెలిపేదేమి.
ఉన్ననీ చిత్తము లేదా యిప్పుడు త్యాగ పన్నగశాయి ఖామమీద

వ॥ ఇత్తెఱంగున వెన్నుని కన్నెలమిన్నయైన ప్రియంవద పిలువఁగా, ప్రియం వదనుజూచి మంజుభాషిణి పలికే మార్గము. 58

తోదకవృత్తం

ఇరుదిక్కుల సేవల నింద్రముఖుల్
సురలందఱు సేయఁగ సొంపులతో
హరిపల్లకి యెక్కెడి యందమిదే
కరిగామిని కామిని కంటివశే! 59

దరువు 20 పల్లవి. చూడవెచెలి హరిరాజసము, చూడవెచెలి, చూడవె

చరణములు. 1. విష్వక్సేనుండు సురలసందడి పేరి
బాడి బరాబరిసేయఁగా వేయిగన్నులవాఁడు
పావడలువేయగా సృష్టిగావించే ప్రోడ
చేలాగియ్యగా మీఱెనుశౌరి॥ 57

2. సారెకు చందమామయ్య జతనముగా నెడలిన
హారము చక్కబెట్టగా, తెమ్మెరపట్టి
కోరిపాదములుపట్టగా, [1]కాకోదరవి
దారి[2]యడపము గట్టగా మీఱెనుశౌరి॥ 58

3. మచ్చిగములరెండు, మలయుచు గడియారము,
హెచ్చరింపవేళఁ జూడఁగా దిక్కులవారు,
హెచ్చి మనవులువేడఁగా, త్యాగమిత్రుఁడు
నిచ్చల ముచ్చటలాడఁగ, మీఱెనుశౌరి॥ 59

వ॥ అని పలుకు ప్రియంవదనుజూచి మంజుభాషిణి పలికే మార్గము.

"హావినవే వనజాయతనేత్రి, వెన్నునివిభవము!"

మంజు॥ మహాభాగ్యమాయె! అయితే చెప్పవే! 60

కం॥ పచ్చవిలుకాని గురుఁడీ
పచ్చల పల్లకిని నెక్కి బహువిభవముతో
ముచ్చటలాడుచు వెంబడి
హెచ్చరికలు సేయుదామె హేమనిభాంగీ॥ 61

వ॥ అని పలికి మఱియు చెలులుపలికే మార్గము. 62

దరువు॥ 21 పల్లవి. మెల్లనే తర్లనీరోయి, పల్లకి మెల్లనె తర్లనీరోయి

చరణములు. 1. దిక్కరులఁ బోలు బలురక్కసుల నుక్కణఁచుదిక్కులేలెడివారు శౌర్యముల
నెక్కువగు[3] మన్నెవారు తోవలను చిక్కువడి కూడలేరు॥

---

[1] గరుత్మంతుఁడు [2] వక్కలు ఆకులు ఉంచుకొనుసంచి. [3] రాజులు.

2. శ్రీపతికి నేర్పులను జూప గంధర్వకుల
దీపకులు పాడనీరోయి అచ్చరల
పాపలను నాడనీరోయి సామితల
తాపసుల చూడనీరోయి

3. నిచ్చలను పెండ్లినడ లచ్చుపడ మెదలకను
వచ్చితిరి బోయవారి కులమునకు
తెచ్చితిరి కీర్తి మీజ మిమ్ములను మెచ్చిని త్యాగశౌరి॥ 62

వ॥ అని పలుకు మంజుభాషిణినిఁ జూచి ప్రియంవద పలికేమార్గము. 63

కం॥ నానాభక్తానేక ని
ధానము సంతత జగన్నిధానము నగు నీ
దానవ వైరిని విష్వ
క్సేనుఁడు నుతియించు ముద్దుచెలియా వినవే॥ 64

వ॥ అని చెలులు పలుకు సమయంబున విష్వక్సేనుండు హరిని కొండాడే మార్గము. 65

॥ చూర్ణిక ॥

జయజయ జగన్నాథ, జలనిధితనయాసనాథా
జయచతుర్ముఖముఖ మఖభుగఖిల మునిగణ పరిసేవ్య
మాన చరణారవింద, గోవిందా జయజయ-నీహారతనూ
జ గానలహరీ విహరమాణ [1]విహంగమ గరుద్భవ మరుద్భ్రమణ
చలిత తటనిచుళనిచయచ్ఛద, నవ్యజనావనీయ మానస్ర
మలవపల్ల వాదరాలింగిత, సకలాంగ కరుణోదయాపాంగ
జయజయ సురశ్రేష్ఠా, జయజయ మురళీ తరళీకృత
కృతాధరోష్ఠా, జయజయ సకలకలాప శహజీమహారాజ
మానస[2]రాజీవ [3]సారంగా, గరుడతురంగా జయజయ,
త్యాగేశరూపా, సలలితాలాపా, నీలమేఘశ్యామా, శ్రీవత్స
లలామా, నమస్తే, నమస్తే, నమస్తేనమః॥ 66

వ॥ అని విష్వక్సేనుండు నుతియింప ప్రియంవదను జూచి మంజుభాషిణి పలికేమార్గము, 67

కం॥ ఈ వితము దేవదేవుఁడు
వావిరిమనలచ్చి నగరి వాకిట నిల్వన్
యావేత్ర పాణి మ్రొక్కుచు
దేవతలను తెల్పు వింత తెరవా వినవే॥ 68

వ॥ అని పలికి మంజుభాషిణీ ప్రియంవదలిద్దఱు స్వామికి హెచ్చరికఁ దెలిపే మార్గము. 69

---

[1] గరుత్మంతునిరెక్కల కదలిక వలన చలించెడు వస్త్రాంచలములు (కొనలు) గలవాఁడ. [2] కమలము.
[3] తుమ్మెద.

దరువు॥ 22 పల్లవి. హెచ్చరిక సచ్చరిత, హెచ్చరిక మౌనినుత
హెచ్చరిక ఘననీల యిందిరాలోలా ॥ప॥

చరణములు. 1. దూరమున నిలిచి కైవారములు చేసి దివి
వారు భయభక్తితో జోహారుజేసేరు॥

2. చేఱరా వెరచి హెచ్చిన ప్రేమ కిన్నెరులు
మీఱికొండాడుచును, మీకు మ్రొక్కేరు ॥హెచ్చ॥ 63

3. మఱలి చూడకను నీచరణములు చూచి ఖే
చరులు గంధర్వు లంజలిఘటించేరు॥

4. సరసపన్నగయక్ష సాధ్యనాయకులెల్ల
కరయుగంబులను జోహారుచేసేరు॥ 64

5. స్తోమములతోఁగూడి భ్రమించుదిక్పతులు
స్వామివారలకు [1]సల్లాముచేసేరు॥

6. తామసించక వీరి గీములకు బొమ్మనుచు
సామి [2]యప్పణ యిమ్మ సత్యాగశౌరి ॥హెచ్చ॥ 65

వ॥ అంత మంజుభాషిణి ప్రియంవదనుజూచి పలికేమార్గము. 70

కం॥ తీయని విల్కానికి క
న్నయ్యాయె వసియింపయోగ్యుఁడై విలసిల్లె
ఈయెడ కలుముల తొయ్యలి
శయ్యాగేహంబుఁజూడు చంద్రనిభాస్యా॥ 71

దరువు॥ 23 ("కొంచగ తైలమీరు" వలె)

పల్లవి. పడకయింటినిఁజూడవే, పడకయింటినిఁజూడు పడతినిక్కముగాను
తడయక మహాలక్ష్మి తాండవమాడుచున్నది

చ.లు. 1. గగనవర్ణుని తన నగరికిఁ దెమ్మని, జగతీపతిసతి పంచిన
చిగురుఁబోణులో యనగ మగరాల నిగరాల తగిన
జగతులను మగువల నీడలు మిగుల పోరాడీని॥

2. చెలఁగి తల్లిదండ్రులను సేవింప [3]మినువాక,
తిలకించి దివినుండి దిగివచ్చెనో యన
కలువలరాయని కళలు సోకినయపుడె
నెలరాలగోడలు జలములూరి జారీని॥

3. కనకగర్భుఁడరసి కల శృంగారముఁదెచ్చి
పొనర నించినయట్టి పొలుపు భండారమన
వినని కానని యట్టి వింతవస్తువులను
దనరుచున్నది చాల [4]త్యాగేశుని సోదరి॥

[1] సలాము యొక్క రూపాంతరము. [2] అనుమతి. [3] ఆకాశగంగ. [4] లక్ష్మి దేవి.

వ॥ అని పలుకు మంజుభాషిణినిఁజూచి ప్రియంవద పలికేమార్గము. 72

మత్తకోకిల వృత్తము

మందరోద్ధరుడాన నాంచిత మందహాసుఁడు నచ్చిదా
నందు డిందు ముకుందుఁ డందమునన్ విరాజిలఁజూచి యీ
సుందరీ మణి మందగామిని శోభనాంగి ముదంబుతో
నిందిరాసతి మందిరంబున నెంత యొప్పెను చూడవే॥ 73

వ॥ అని పలికి మఱియు పలికేమార్గము. 74

24 దరువు అంగన యొప్పెను ఆదిలక్ష్మి శృంగారములకు శృంగారమై॥

చరణములు. 1. [1]సరసానన భాషణ, మధ్యములను
హరులను, హరులను, హరులను దెగడుచును॥

2. పేర్మికటి వళుల జిగిని మీగాళ్ళను, కూర్ములకూర్ముల
కూర్ములు గేరుచు॥

3. దరహాస కుంతల శయరుచులను
ఘనసార, ఘనసార, ఘనసారము లణఁచి॥

వ॥ అని పలుకు ప్రియంవదను జూచి మంజుభాషిణి పలికేమార్గము. 75

కం॥ శరదోన్ముఖ చంచల యన
హరికెదురుగ లచ్చివచ్చు నవసరమున నీ
సురలంజలి సేయగఁ గని
తరుణులు హెచ్చరికఁ దెలుపు దారిని వినవే॥ 76

28 వ॥ అని పలికి జలధి తనయను జూచి మంజుభాషిణి పలికేమార్గము. 77

25 దరువు 1. కలయ[2]తూరుపు నేలుబడి మన్నె దొర మ్రొక్కె
కనుగొనుము బహుపరాకు దేవి కనుగొనుము బహుపరాకు॥

2. పలుమారు గాలి నెచ్చెలి దండమిదె నిదె
బహుపరా కెచ్చరిక దేవి బహుపరా కెచ్చరిక॥

3. [3]దక్షిణపు దొర బత్తి మొక్కుచున్నాఁడు
మా ధవళాక్షి హెచ్చరిక దేవి॥

4. [4]రక్కసుల గమికాఁడు మ్రొక్కి యంజలిఁజేసె
రాజముఖి హెచ్చరిక దేవి॥

5. మీఱి[5]పడమటి దునేదారి జేజేవెట్టె
మారమణి బహుపరాకు దేవి॥

---

[1] ముఖసౌందర్యము, వచోవిలాసము, నడుము పొంకములందు వరుసగ చంద్రుని, చిలుకను, సింహంమును అతిశయించునది. క్రమాలంకారము; శ్లేష. ఇట్లే ఇతర పాదములందును. [2] ఇంద్రుఁడు. [3] యముఁడు. [4] నిరృతి. [5] వరుణుఁడు. దునేదారి = శూరుఁడు.

6. దారిగా [1]చిలుక తత్తడికాఁడు చేమోడ్చె
తన్వంగి హెచ్చరికె॥

7. గ్రక్కునను [2]రొక్కములుగలవాఁడు పొగడీని
కరిగమన బహుపరాకు।

అక్కరో ఈశానుఁ డరుదెంచె నిదె చూడు
త్యాగానుజ పరాకు॥

వ॥ ఇత్తెఱంగున లక్ష్మీదేవి విష్ణువునెదురుకొనఁగ ప్రియంవద మంజుభాషిణినిఁజూచి పలికేమార్గము,

లయగ్రాహి

కీరములు చేరువ వచోరుచులఁ గోరఁగ మ
యూరములచాలు సుమహారఘనవేణీ
భారమునుజూచి [3]ఘనవారమని లావులు వె
లారిచి నటింప పరివారజనముల్ గై
వారములుసేయ కలుకావరముమీఱి చెలు
వారు నును చూపులను నూలుకొన నిగ్గుల్
నీరనిధికన్య నవ సారసవిహార, దను
జారిని నుతించు నల గౌరవముఁగంటే॥ 79

వ॥ ఇత్తెఱంగున వచ్చిన జలధితనయ భావముఁదెలిసి చెలులుపలికే మార్గము. 80

26 దరువు॥ పల్లవి. [4]కావవే కావవే కరివరదా దేవదేవ మా దైవమునీవే

చరణములు. 1. మొగిచి గరిమ సుగతుఁడును కలికివి నీవే గుఱు
తుగ త్యాగేశ సఖుఁడవీవే

2. పేర్మిసేయు నాపన్నిధినీవె వరగ శాహన్నృప
పాలుఁడవీవె,

3. మొగిచి, సోమకుని, నిగమము లజునికిఁ
దగనొసఁగిన వాలుగనీవె॥

4. భుగభుగయని నగమొగి మునిఁగిన
చక్కగ పైకెత్తిన కమఠమునీవే॥

5 సురరిపు పురిగొని, ధరనొకకోఱను.
కెరలిఁచి తాల్చిన కిటినీవే॥

6. అరుదుగ నఖముల నసురునివక్షము
జిరజిరఁ జీరిన నరహరినీవే॥

---

[1] మన్మధుఁడు. తత్తడి – వాహనము. [2] కుబేరుఁడు. [3] మేఘసమూహము. [4] ఇందు విష్ణుదశావతార కార్యములు వర్ణింపఁబడినవి.

7. అడిగి బలిని మూడడుగులు శ్రేష్ఠుని కడఁ
గెడపిన వడుగవునీవే॥

8. తొడబడి రిపులను దునిమి అనంబును
బడసిన భృగుముని పట్టివి నీవే॥

9. కడలిఁగట్టి దశకంఠుని కొట్టి పెం
పడరిన రఘురాముఁడు నీవె॥

10. పిడుగు మునలమునఁ బొడిచి ప్రలంబునిఁ
బడవైచిన బలభద్రుఁడ వీవె ॥ 5 ॥

వ॥ అని పలికి చెలులు మఱియు పలికేమార్గము. 81

"హా వినవయ్యా స్వామి బడలికలార నీ
హంసతూలికా తల్పమున వేంచేయవయ్యా. స్వామి మహాభాగ్యమాయె॥"

వ॥ అంత ప్రియంవద మంజుభాషిణినిఁ జూచి పలికేమార్గము. 82

కం॥ ఈరీతి సన్నుతింపుచు
వారిజముఖి హరినిఁ దెచ్చి వరసుమశయ్యా
గారమున నుంచ నెచ్చెలు
లారతు లెత్తేరు చూడు మంబుజ వదనా॥ 83

వ॥ ఇత్తెఱంగున మంజుభాషిణీ ప్రియంవద లిద్దఱును చెలులఁ జూచి ఆరతు లెత్తుఁడని పలికేమార్గము. 84

27 దరువు హారతులెత్తరే శౌరికిని మీ రారతులెత్తరే శౌరికిని
హరికి, మాయాధారికి, దైత్యవిదారికి, త్యాగమురారికి హరికి ॥ 1 ॥

ధీరునికి, నీ శుభోదారుని కళలవిహారుని కమరా ధారుని కివుడు ॥ 2 ॥
నేతకు పోషితధాతకు దానవజేతకు మదనుని తాతకు వేగ ॥ 3 ॥

వ॥ ఇత్తెఱంగున చెలులు హారతులెత్తగ, [1]చిరముత్తైదువులు జయమంగళము నుడివే మార్గము. 85

28 దరువు 1. రాకేందువదనకు రాజీవలోచనకు శ్రీ కామినీమణికి కోకకుచకు
కాకోదర స్వామి కమనీయ తల్పునికి, శ్రీ కరానందునికి
చిన్మయునికి జయమంగళం నిత్య శుభమంగళం ॥

2. క్షీరాబ్ధి పుత్రికిని శృంగార గాత్రికిని, మారుగన్నట్టి మా మహాలక్ష్మికి
భూతిమయ చెల్వునికి పుండరీకాక్షునికి కోరియజుఁ గన్న వైకుంఠునికిని ॥ జయ ॥

---

[1] పెద్దముత్తైదువులు.

3. మహిళాశిరోమణికి మత్తేభయానకును,
మహితగుణశీలకును మా తల్లికి
శహారాజపాలునికి సత్యవినోదునికి
విహగేంద్ర గమనునికి వెన్నునికిని
జయమంగళం నిత్య శుభమంగళం ॥

వ॥ ఇత్తెఱంగున హారతులెత్తి చెలులు, నలినజ జనకుడైన వెన్నునిలాలి యూచేమార్గము. 86

29 దరువు॥ పల్లవి. లాలిలాలి, లాలియూగవయ్య, లాలితనీలోపలా

చరణములు. 1. లాలిమంజులా లీలాహార, లాలితామర రిపుజాలహార,
హాలి కల్మల జవరాలినేలిన గుణ
శీల శాహాభూపాల సన్నుతిలోల లాలిలాలి॥

2. నిగమగోచర మున్ను మగటిమిగల దంతి మా
యపు మకరిచే, తగిలి చింతనొంది వగపుతోన
గగనవర్ణ మముఁగావు మన, అగపడి మకరిని
హరియించి గజరాజు దిగులుదీర్చినట్టి దీనదయాపర ।

3. కయ్యమెన్నుచు, కళదీయ దుశ్శాసనుం డొయ్యన
ద్రౌపది చెయ్యిఁబట్టి చీరదుయ్యఁగను
తొయ్యలి నినుఁ జీరి కుయ్యఁగను, అయ్యెడ
పాంచాలి కక్షయపటములు
చయ్యన నొసఁగిన చక్కనిసామి॥

4. మెల్లమెల్లనె పొంచి ఉల్లాసమున నీవు
ఒంటిపాటునను, మొల్లలిచ్చేమని బొల్లుచును
అల్లన మైమచ్చు జల్లుచును, గొల్లపడుచులను
గుబ్బలు గిల్లుచు మల్లాడి కూడిన నల్లనిసామి॥

5. కొఱత నింద్రుండు పంప నుఱుముచు మేఘము
లుప్పరముననుండి అరుదుగ జడివాన గురియఁగను
అరసి జనులుభీతి దొరయఁగను,
వెరవకుఁడని ఒంటి వ్రేల నేలకొండ
ధరియించి కాచిన త్యాగమురారి, లాలిలాలి॥

వ॥ ఇత్తెఱంగున వనజాయత నేత్రలు వనజనాభుని లాలియూచి అనంతరంబున, అన్నువలు, వెన్నుని, ఆరగింపుమని చేరి వేడుకొనే మార్గము. 87

30 దరువు॥ పల్లవి. ఆరగింపుము రావయ్య మీఱిన బడలికదీఱ వివిధరుచి
బాఱెడి బంగారు పళ్లెరముననను ॥ ప ॥

చరణములు. పేరిననేతులు పిండివంటలును, సారపప్పులు సరసాన్నంబులు,
కారమగుకూరలు చారులు పచ్చడు లూరుబిండ్లు పులియోగిర వడలు॥

2. పొలుపుగ నిడ్డైన పూర్ణము కుడుములు తెలివి మండిగలు తిమ్మనంబులు
కలవంటకములు, పలుచని దోసెలు, వెలగిల్లు బూరెలు, వెన్నప్పములు ॥

3. మెరుగగు వరుగులు, మీగడ పెరుగులు, వెరవగు వగవగ లూరగాయలు,
సురుచిర రుచిగల, సొంటి మజ్జిగలు, తరుచుగ చవిణ త్యాగేశనుత ॥

వ॥ ఇ త్తెఱంగున ఆరగించిన యనంతరంబు హారిరమలు జతగూడియుండు సమయంబున చెలులు అష్టకము నుడివేమార్గము 87

31 అష్టకము

మించివెన్నుడు మోముఁజూచిన, మెలతరో తలవంచకే
పంచబాణుని తండ్రి పలుకుల, భామినీమణి మించకే॥
చంచలాక్షీ విభుని చిన్నెల చిత్తమున చలియించకే।
అంచయానరొ శౌరి కూరిమి, నవనిపై మరలించకే॥
చేడె [1]సిబ్బితి మానవే నీ తోడి కాంతలఁ జూడవే
ప్రోడవై విడెమియ్యవే విభుపేడి ముచ్చటలాడవే
పాడిఁదప్పక యుండవే యీ పడుచుతన మిక వీడవే
జోడుబాయక త్యాగశౌరిని సురతకేళినిఁ గూడవే॥ 88

వ॥ అనంతరము చెలులు ధవళము నుడివే క్రమము. 89

'పరాకు స్వామి' 32 ధవళము

దయసేయుము వనమాలి దయసేయుము గుణశాలి
దయసేయుము అనుకంపాళి దయసేయుము రతికేళి॥

పలుమాటలకును బోదు కలకల పలుకఁగలేదు
ఇల నెందులకును రాదు, కలుములచెలి మిగుల సాదు॥

చుక్కల దొరనైదోడు చొక్కపు జలజములీడు
చక్కని తల్లికి జోడు, యెక్కడ గానము చూడు॥

చిగురు విల్తునిఁగన్నచేడియ వయసున చిన్న
సొగసగు రూపున నెన్న మగువల లోపల మిన్న॥

సరసములాడెడు దారి, నెరుగదు జలధికుమారి
గుఱుతుగ దిద్దుకో మీటి కూడుము త్యాగమురారి॥

అనంతరము చెలులు జారి హెచ్చరించే మార్గము. 90

---

[1] సిగ్గు.

॥ శారి ॥

33 దరువు ఓహోయనరోయి, మీరోహోయనరోయి,
ఆహా. ఏమరియుంటిరా ఆజ్ఞ వచ్చెనోయి
రక్కసుల సూడునేడు, చక్కని లచ్చినిఁగూడి,
మిక్కిలి విభవమున మీఱుచున్నాఁడు,
అక్కజముగ తూరుపుదిక్కుగాచే శూరులార॥
[1]ఇక్కువఁగదలక. హెచ్చరికఁ బూనరోయి
[2]తచ్చనలు మానరోయి॥

పక్కిజక్కినెక్కురౌతు పాలవెల్లియల్లు డిపుడు
అక్కలిమి చానతోన ఆడుచున్నాఁడోయి
దక్షిణంపుశూరలార ఉక్కుపొడిరాల మీరు
నొక్కట హెచ్చరికతో నొరులఁగంటె చెండరోయి
మురువుతో నుండరోయి॥
పొంకముగఁజుట్టు కైదువఁబూనియుండెవాఁడు మేటి,
పంకజముఖినిఁగూడి శాశినున్నాఁడోయి
వంకమాని పడమటివాకిట కావలియుండె
తెంకలార యింక మాశంకలెల్లఁ బాపరోయి
బింకెములు చూపరోయి॥
[3]పూతకమైదవ మామాముపొల్చు త్యాగేశ
హితుఁడు అత్తరుణీ మణిగూడి, అత్తమిల్లెనోయి
ఉత్తరపువాకిటనున్న మన్నెవారలార,
హత్తిబత్తి తోన దానవారి ముద్రఁబూనరోయి॥

వ॥ ఈరీతి తన నాతినిఁగూడి దనుజారాతిహెచ్చిన మోహంబున మెచ్చుచు గ్రుచ్చి కౌగిలించుకొని పచ్చవిల్తుకేళిఁగూడిన బడలికలాఱ పాల్కడలియందు సుఖయించియుండె నంత, కార్తిక యేకాదశిరాగా బ్రాహ్మముహూర్తంబున, వందిమాగధులు మేలుకొని, హరి, మేలుకొన, మేలుకొలుపునుడివే మార్గము. 91

34 దరువు మేలుకొలుపు - దేశాక్షి రాగము

గరుడకిన్నరయక్ష గంధర్వవతులెల్ల
గరిమ మీవాకిలిఁ గాచియున్నారు
సురలు పన్నగులు ఖేచరులు సిద్ధసాధ్యులు
వరుస మిము సేవింప వచ్చియున్నారు
మేలుకొనవే శ్రీధర॥
పరమ మునీంద్రులు భాగవతోత్తములు
అరసిదేవరను, కొనియాడు చున్నారు,

---

[1] ఉన్నచోటు. [2] కపటము ; పరిహాసము. [3] ఇందు అర్థము పొసఁగుట లేదు.

సరసిజభవుఁడు మీ చరణపంకజముల
గుఱిగొని భజియింప గోరియున్నాఁడు ॥ 2 ॥

భోసల కులసింధు పూర్ణచంద్రుండయిన
శ్రీ శాహభూపాల శేఖరుఁడు వాసిగా
మీమీద వరుసతో కవితలుచేసి
వినిపింపగా నీకు వేచియున్నాఁడు మేలుకోవే శ్రీధరా ॥ 3 ॥

35 దరువు — మలిహరి రాగము

పల్లవి — మేలుకోవయ్యా దేవ నీలవర్ణా ॥
జగమేలు శ్రీధర మునులు మేలుకొల్పేరు ॥ ప ॥

చరణములు
1. అల్ల తెమ్మెర తల్లి, [1]అకరులు వెదజల్లె
అల్లన జక్కవ లతిశయిల్లె,
తెల్లనయ్యెను నిండు దీపకళికలెల్ల
తెల్లవారెను దిశలు తేజరిల్లె॥

2. [2]ఇవముచాయలవాఁడు సవరను చెలువాఱె
దివి రిక్కలోలిమై తెలివిమీఱె
కవిసి యిరు లెల్లకలయఁ [3]దొనలు దూరె,
త్రోవవెడలె తుమ్మెద దొమ్మిగేరె॥

3. తెలిమించువాంగల్లు దిక్కులఁ బఱతెంచె
నిల మరుఁడు సింగాణి నెక్కుడించె
సొలయ వెన్నెల పులుగు నృతిజాలు ప్రాపించె
తొలిగట్టుపై ప్రొద్దు తోచిమించె॥

36 దరువు — దేవగాంధారి రాగము

పల్లవి — మేలుకోవయ్యా, దేవ, మేలుకోవయ్యా
నీలమేఘశ్యామ - నిత్యకల్యాణ॥

చరణములు
3. కినిసిదానవుండు, [4]తొలిమినుకులను దొంగిల
వనరాశిలో దాగె వంచనలను,
మనమునను నుతిజాలు, పెనుగొనఁగ వేదములు,
తనకిమ్మనుచు వచ్చి ధాతయున్నాఁడు॥

2. దనుజేంద్రుఁ డలుకతో కనలి యిటు నీ దైవ
మనుజూపుమని సుతుని చెనకు చున్నాఁడు,
మొనసి ప్రహ్లాదుండు, మురహార చక్రధర
వనజాక్ష కావుమని వనరుచున్నాఁడు॥

---

[1] పుప్పొడి. [2] హిమాంశువు; చంద్రుఁడు. [3] రతుములయిన గుహలు. [4] వేదములు.

3. కరి మకరిచే తగిలి కరుణింపుమని నుతి
 ధ్యావింపు చున్నదియు,
 గరిమ శ్రీ సాహేంద్రుని
 వీరకవితలను మాగధులు
 పరిపరివిధములఁ బాడుచున్నారు.

37 దరువు — భైరవి - రాగము

పల్లవి — మేలుకో శ్రీధర మేలుకో మురహర,
మేలుకోచక్రధర, మేలుకోవయ్యా॥
ఒకవంక కలువలు ముకిళితమాయెను.
అకళంక కువలయ మతిభీతిఁజెందె
ఒకకన్ను వికసించె నువిదెలతోఁగూడ సకల
జనములకును సంతోషమాయె॥
కలయ నైదువరాలు కలయ నైదువరాలు
చెలఁగి పొగడ నరులు శ్రీశాహవినుతా॥

వ॥ ఇత్తెఱంగున స్వామి మేలుకొన్న తదనంతరంబున శోభనమునుడివే క్రమము. 92

38 దరువు 1. శోభనమే శ్రీహరికి శోభనమే శ్రీసతికి
శోభనమే శౌరికిని, శోభనమే లక్ష్మికిని॥

2. నగవరోద్ధారునికి, నగసన్నిభకుచయుగకు
గగనవర్ణునికిని గగనమధ్యకును,

3. శంబరరూపునకు శంబర నయనకును,
అంబుజనాభునికి, నంబుజ గేహకును॥ శోభనమే॥

4. త్యాగేశమిత్రునికి, త్యాగేశసోదరికి,
భోగీశ శాయికిని, భోగీశవేణికిని॥ శోభనమే॥

మంగళము — ద్విపద

శ్రీలోలుపేర నాశ్రితపాలుపేర నీలవర్ణునిపేర నిరుపముపేర
నారాయణునిపేర, నగధరుపేర వారిజోదరుపేర, వైకుంఠుపేర
పల్లకిసేవ ప్రబంధరత్నంబు పల్లవాయుధ సమప్రభగలవాఁడు
భూపాలమణి యేకభూధవయువతి దీపాంబగర్భాబ్ధి దివ్యరత్నంబు
సత్యభాషా హరిశ్చంద్రుఁ డుత్తముఁడు సత్యాగరాజాంఘ్రిసన్నుతిపరుఁడు
వాసుదేవచరిత్ర వర్ణనారతుఁడు భోసలకులశాహ భూపాలమౌళి
విరచించె సత్కవుల్ విస్మయమంద ధరణిలో నాచంద్రతారార్కముగను॥

విష్ణుపల్లకిసేవ ప్రబంధము సర్వము సంపూర్ణము.

★